అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

శుక్రవారం 26 మే 2023

ఉష్ణోగ్రతలు

	గరిష్ట	కనిష్ట
నల్లగొండ	42.5	24.0
సూర్యాపేట	41.5	31.5
యాదాద్రిభువనగిరి	41.0	30.1

మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానా, జైలు తప్పదు

నల్లగొండ:మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదని ట్రాఫిక్ సీఐ చీర్ల శ్రీను హెచ్చరించారు. గురువారం మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 15 మందిలో ఒకరు మూడోసారి దొరికినందున అతనికి 3000 రూపాయల ఫైన్, 30 రోజుల జైలు శిక్ష, మిగిలిన 14 మంది వ్యక్తులకు జరిమానా విధించారు. మొత్తం 15 మందికి గాను 25,500 రూపాయల జరిమాన విధించారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐతో పాటు, ట్రాఫిక్ సిబ్బంది ఏఎస్ఐ సత్యనారాయణ, పీసీలు అహ్మద్, ఇక్బాల్, లింగయ్య పాల్గొన్నారు.

నేడు మిర్యాలగూడలో మంత్రుల పర్యటన



- అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు శంకుస్థాపనలు
- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే భాస్కరరావు

నవతెలంగాణ-మిర్యాలగూడ

నేడు మిర్యాలగూడ పట్టణంలో రాష్ట్ర మంత్రులు పర్యటించనున్నారు. రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిలు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి పలు శంకుస్థాపనలు చేయనున్నారు. ఉదయం 10 గంటలకు వేములపల్లి గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తారు. మిర్యాలగూడ పట్టణంలోని చింతపల్లి ఇంద్రమ్మ కాలనీలో బస్తీ దవఖానను ప్రారంభిస్తారు. ఏరియా ఆస్పత్రిలో 14 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణాన్ని శంకుస్థాపన చేస్తారు. ఐదు కోట్ల 60 లక్షలతో నూతనంగా 28 పీహెచ్సీ కేంద్రాలను ఏర్పాటు చేస్తుండగా వాటిని శంకుస్థాపన చేస్తారు. 11:30 గంటలకు స్థానిక ఎన్ఎస్పీ క్యాంపు మైదానంలో బీఆర్ఎస్ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడుతారు. మంత్రుల పర్యటన సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల పనతీరును ఆత్మీయ సమ్మేళనం జరిగే సభ స్థలాన్ని గురువారం ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి పరిశీలించారు. మంత్రుల పర్యటనకు అన్ని ఏర్పాటు పూర్తయినట్లు తెలిపారు.

కోమటిరెడ్డికి ప్రజలే అంతిమ నిర్ణేతలు..

- వెంకట్‌రెడ్డికి మతిస్థిమితం లేదు
- వారిది పూటకో మాట..రోజుకో పార్టీ
- నల్లగొండకు ఐటీ హబ్ ప్రజల చిరకాల కోరిక
- జూన్ మొదటి వారంలో మంత్రి కేటీఆర్‌తో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ

కోమటిరెడ్డికి ప్రజలే అంతిమ నిర్ణేతలు.. నల్లగొండ నియోజక వర్గంలో కాంగ్రెస్ వాళ్లకు అభివృద్ధి కనబడటం లేదని, భువనగిరి పార్లమెంట్ సభ్యులు వెంకటరెడ్డికి మతిస్థిమితం లేదని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి విమర్శించారు. గురువారం నల్లగొండ పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఐటీ హబ్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పూటకో మాట, రోజుకో పార్టీ మారే కోమటిరెడ్డి అన్నదమ్ములను ఎవ్వరు నమ్మరు అని పేర్కొన్నారు. వీరిద్దరూ అభివృద్ధి నిరోదకులుగా మారారని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు అనవసర విషయాల్లో తనను లాగుతున్నారని, తనపై బురద జల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో కావాలని తనపై దుష్ప్రచారం చేస్తున్నారని, ప్రజలకు అన్ని తెలుసు తనపై అభాండాలు వేసే వాళ్లకు ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. అభివృద్ధి వైపే ప్రజలు ఉంటారని, కోమటిరెడ్డి లాంటి వారిని ఎవ్వరు నమ్మొద్దు అన్నారు. నల్లగొండకు ఐటీ హబ్ అనేది ఇక్కడి ప్రజల చిరకాల కోరిక అని ముఖ్యమంత్రి కేసీఆర్, ఐటీ మంత్రి కేటీఆర్, జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డిల సహకారంతో నల్లగొండకు ఐటీ హబ్ మంజూరు అయిందన్నారు. ప్రస్తుతం ఐటి హబ్ నిర్మాణ పనులు 90 శాతం పూర్తి అయిందని, మరో మూడు నెలల్లో నిర్మాణం పూర్తి చేసి ఐటీ హబ్‌ని ప్రారంభిస్తామన్నారు. నల్లగొండ చరిత్రలో నిలిచేలా ఐటీ హబ్ నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 16 కంపెనీలు నల్లగొండ ఐటీ హబ్‌లో తమ బ్రాంచ్‌లు నెలకొల్పుతామని ఒప్పందం చేసుకున్నాయని, మొత్తం 3 వేల మంది యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. పట్టణంలో నిర్మిస్తున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీ భవనం కూడా పూర్తి కావొస్తున్నదని, మెడికల్ కాలేజీకి ప్రొఫెసర్‌లు, డీన్‌లు, డాక్టర్‌లను ప్రభుత్వం కేటాయించిందన్నారు. నల్లగొండలో గులాబీ జెండా ఎగిరిన తర్వాత రూపు రేఖలు పూర్తిగా మారిపోయాయని, నల్లగొండను నందన వనంగా అభివృద్ధి చేస్తున్నమన్నారు. జూన్ మొదటి వారంలో మంత్రి కల్వకుంట్ల తారక రామారావు నల్లగొండలో పర్యటించి 139 కోట్ల రూపాయలతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారని తెలిపారు. ప్రజలు గులాబీ పార్టీ వైపే వుంటారని, మళ్లీ అభివృద్ధికి పట్టం కడుతారని చెప్పారు. అనంతరం నిర్మాణం అవుతున్న ఐటీ పార్కును పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్‌గౌడ్, గొల్లగూడ పీఏసీఎస్ చైర్మెన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, రాష్ట్ర నాయకులు కటికం సత్తయ్యగౌడ్, సుంకరి మల్లేష్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, అధికార ప్రతినిధి సంధినేని జనార్ధన్‌రావు, కౌన్సిలర్లు అభిమన్యు శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జూన్‌లో 5 వ విడత భౌతిక వేలం

- అదనపు కలెక్టర్ ఖుష్బుగుప్తా

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



జిల్లాలోని నార్కట్‌పల్లి మండలం ఎల్లారెడ్డి గూడ గ్రామంలో రాజీవ్ స్వగృహ శ్రీ వల్లి టౌన్ షిప్ ఓపెన్ ప్లాట్లు, పాక్షిక నిర్మాణ గృహాలకు జూన్ 5 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు ఐదవ విడత భౌతిక వేలం నిర్వహించనున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఉదయా దిత్య భవన్‌లో నిర్వహించిన ప్రీబిడ్ సమావేశంలో అదనపు కలెక్టర్ 5 వ విడత భౌతిక వేలం నియమ నిబంధనలు, ప్రక్రియపై అవగాహన కలిగించారు. విడతలుగా నిర్వహించిన వేలం తర్వాత మిగిలిన 59 ఓపెన్ ప్లాట్‌లు, 209 పాక్షిక నిర్మాణ గృహాలకు భౌతిక వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓపెన్ ప్లాట్లకు చదరపు గజానికి 6 వేల రూపాయలు, పాక్షిక నిర్మాణం అయిన గృహాలు నిర్మాణ దశలు అనుసరించి చదరపు గజంకు 6 వేల రూపాయల నుండి 10,500 రూపాయలు అప్ సెట్(కనిష్ట) ధరగా నిర్ణయించినట్లు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న అరుదైన అవకాశం అని, ఎటువంటి చిక్కులు లేని ఓపెన్ ప్లాట్ల ను స్వంతం చేసుకోవాలనే ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ భౌతిక వేలంలో పాల్గొనే వారు రూ.10 వేలు ఈఎండీ జిల్లా కలెక్టర్ పేరున చెల్లించి వేలంలో పాల్గొన వచ్చని తెలిపారు. వివరాలకు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సయ్యద్ షఫీని 9154339209 సంప్రదించాలని కోరారు.

తగ్గిన ధరలు ఇక్కడ వర్తించవా!

- పాత ధరలకే మద్యం విక్రయాలు
- అందిన కాడికి దోచుకుంటున్న షాపు యజమానులు



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలకేంద్రంలోని ప్రజా వైన్స్ యజమానులు ప్రజలను అందిన కాడికి దోచుకుంటున్నారు.ప్రభుత్వం మద్యం ధరలు తగ్గించి నెల కావస్తున్న ఇక్కడ పాత ధరలకే మద్యం విక్రయిస్తున్నట్లు మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు.మే 5న రాష్ట్ర ప్రభుత్వం ఒక క్వార్టర్ పైన రూ.10,ఆఫ్ పైన రూ.20, ఫుల్ బాటిల్ పైన రూ.40 తగ్గిస్తున్నట్లు ప్రకటన చేసిన సంగతి పాటకులకు విధితమే.తగ్గిన ధరలు ఆరోజు అర్ధరాత్రి నుండే అమల్లోకి వస్తాయని ప్రభుత్వం ప్రకటన చేసినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వల్ల యజమానులు నేటికీ పాత ధరలకే మద్య విక్రయాలు చేపడుతున్నట్లు ప్రజల ఆరోపిస్తున్నారు.ప్రభుత్వం ధరలు పెంచినా తగ్గించినా ఆ ధరలు అమలయేటట్లు చూడాల్సిన సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి.ధరలు పెంచితే వెంటనే వచ్చి సరుకు నిల్వలను లెక్కించి పెరిగిన ధరలకు అమ్మించే అధికారులు తగ్గించిన ధరలను ఎందుకు అమలు చేయడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.సంబంధిత ఆబ్కారి శాఖ అధికారులు వైన్స్ యజమానులతో కుమ్మక్కై ప్రజలను దోచుకుంటున్నారు.వైన్స్ యజమానులు షాపులో హోల్‌సేల్ రిటైల్ వేరువేరుగా రెండు కౌంటర్లు ఏర్పాటు చేసి బెల్ట్ షాపులకు అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నా పట్టించుకోవడంలేదనే ఆరోపణలు ఉన్నాయి.వేసవిలో బీర్లు ఎక్కువగా అమ్ముడుపోతుండడంతో ప్రజలు అడిగిన కింగ్ ఫిషర్ బీర్లు ఇవ్వకుండా షాప్ యజమానికి నచ్చిన బీరులను కట్టబెడుతూ ప్రజలను దోచుకుంటు న్నారని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. కింగ్ ఫిషర్ బీర్లు అధిక ధరలకు బెల్టుషాపు యజమానులకు విక్రయిస్తూ ప్రజలకు మామూలు బీర్లను కట్టబెడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని తగ్గించిన ధరలకు మద్య విక్రయాలు జరిగే విధంగా చూడాలని, ప్రజలు కోరుకున్న పేర్లను అమ్మాలని,బెల్టు షాపులకు ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయాలు చేపట్టాలని పలువురు మద్యం ప్రియులు కోరుతున్నారు.

కాపుగల్లులో పడగ విప్పిన విషజ్వరాలు





- ప్రతి ఇంట్లో ముగ్గురు బాధితులు
- కీళ్ల నొప్పులు, కాళ్ళు చేతులు వాపులు ప్రధాన లక్షణాలు
- జ్వరం తగ్గినా పది రోజులపాటు అవే లక్షణాలు

కోదాడరూరల్:మండల పరిధిలోని కాపుగల్లు గ్రామ ప్రజలను విషజ్వరాలు అవహించాయి. గత వారం రోజులుగా గ్రామంలోని ముఖ్యంగా ఎస్సీ కాలని ప్రజలు విష జ్వరాలుభారినపడ్డారు. ప్రతి ఇంట్లో ముగ్గురు జ్వర పీడితులు ఉన్నారు. వీరందరిలో వేర్వేరు లక్షణాలు బయటపడుతున్నాయి. కొందరిలో కీళ్ల నొప్పులు ఉండగా మరి కొందరిలో కాళ్ళు, చేతులు వాపులు కనిపిస్తున్నాయి. పిల్లల్లో 103 డిగ్రీలు టెంపరేచర్ ఉంటుండగా ఫీట్స్ వస్తున్నాయని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెద్దవాళ్ళల్లో కీళ్ల నొప్పులు, వాపులు నడవలేని పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. ఇద్దరు ఉన్న ఇంట్లో ఇద్దరు రోగనా భారిన పడడంతో మంచినీళ్ల ఇచ్చే పరిస్థితి లేదని కన్నీటిపర్యంతం అవుతున్నారు. రక్త పరీక్షల్లో రిపోర్ట్స్ నార్మల్‌గా వస్తున్నాయని అంటున్నారు. కాలని వాసులు, అంతుచిక్కని ఈ విషజ్వరాలు వలన ఏమి జరుగుతుందో అర్థం కావడం లేదని భయపడుతున్నారు. ఇంత జరుగుతున్న గ్రామంలో ప్రభుత్వ ఆస్పత్రి ఉన్నా వైద్య సిబ్బంది పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైద్యం కోసం రోగులు కోదాడ ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్తున్నారు. కొందరు ఆర్ఎంపీలను ఆశ్రయిస్తున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాల్సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.

నిప్పుల కొలిమి

- రోహిణి కార్తెతో ఉక్కిరిబిక్కిరి
- మండే ఎండలతో అవస్థలు పడుతున్న ప్రజలు
- దాహార్తి తో ప్రజల ఇక్కట్లు
- రోడ్లన్నీ నిర్మానుష్యం
- 45 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రత



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో మండే ఎండలు నిప్పుల కొలిమిగా మారాయి.గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ఎండలు ఆది నుండే దంచి కొడుతున్నాయి.ఉదయం తొమ్మిది గంటలు దాటిందంటే బయటకు రావాలంటే ప్రజలు జంకుతున్నారు. పిల్లలు, వృద్ధుల పరిస్థితి దారుణంగా మారింది .మండే ఎండలను భరించలేక ప్రజలు ఇళ్లకే పరిమిత మవుతున్నారు.కొన్ని రోజుల నుండి ఎండ 40 డిగ్రీల నుండి ఏకధాటిగా 43 కు పెరుగుతూ ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేస్తూ వచ్చినది. కాగా గత రెండు మూడు రోజుల నుంచి 45 డిగ్రీలకు ఉష్ణోగ్రత చేరడంతో ప్రజలు అల్లాడిపోయారు. ఇదిగాక గురువారం రోహిణికార్తె జొరబడడంతో మండే ఎండలు అధికమయ్యాయి. ఉదయం నుండే ఎండలు నిప్పుల కొలిమిగా మారాయి. మధ్యాహ్నం వరకు ఆ వేడి అధికమై ప్రజలను అతలాకుతలం చేస్తున్నది.పలు అవసరాల నిమిత్తం గ్రామ ప్రాంతాల నుండి పట్టణాలకు వచ్చే ప్రజలు దాహార్తి తో అలమటిస్తున్నారు. పట్టణంలో మాత్రం స్వచ్చంద సంస్థలు అక్కడక్కడా చలి వేంద్రాలు ఏర్పాటు చేయడంతో ప్రజలు కొంత మేరకు ఉపశమనం పొందుతున్నారు.ప్రధానంగా భానుడు నిప్పులు చెరుగుతున్నాడు.ప్రతిఏడాది ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. భూభాగం వేడెక్కుతుంది. జిల్లా కేంద్రంలో ఉష్ణోగ్రతల్లో పెనుమార్పులు చోటు చేసుకున్నాయి. ప్రభుత్వం హరితహారం పేరుతో కోట్లు ఖర్చు చేస్తున్నప్పటికీ సరైన ఫలితాలు రాక అటవీ శాతం తగ్గి ఎండలు పెరుగుతున్నాయి. ప్రధానంగా జిల్లాలో అటవీ శాతం 5.88 శాతం కూడా లేకపోవడం గమనార్హం.దీంతో పర్యావరణ విపత్తులు తలెత్తుతున్నాయి.అదేవిధంగా వర్షపాతం తగ్గి భూగర్భంలో జలాలు పడిపోతున్నాయి. ఇదిగాక పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్ల నిర్మాణం విస్తరించడంతో సూర్యుడి కిరణాలు భూమిని చేరకుండా సిసి రోడ్లకు చేరుకున్న వేడి భూమిలోకి వెళ్లకపోవడంతో ఉష్ణోగ్రత పెరుగుతుంది. గతంలో మట్టి రోడ్లు ఉండేవి. అందుకనుగుణంగా వర్షం పడగానే వర్షపు నీరు మట్టిలోకి ఇంకి చల్లగా ఉండేది. కానీ నేటి పరిస్థితి అందుకు భిన్నంగా మారింది. జిల్లాలోని పట్టణ ప్రాంతాలైన సూర్యాపేట, కోదాడ ,హుజూర్‌నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరిలో అత్యధికంగా ఏసీలు వినియోగిస్తున్నారు. స్తోమత కలిగిన వారు ఏసీలు పెట్టడంతో కూడా ఉష్ణోగ్రత పెరుగుతుంది. కాగా రోహిణి కార్తెలో ఎండల వేడిమికి రోళ్ళు కూడా పగులు తాయనే సామెత ఉన్న విషయం విదితమే.ప్రస్తుతం పరిస్థితులు చూస్తే ఇప్పుడు అదే జరిగేటట్లుగా కనిపిస్తుంది. ఎండల వేడిమి ప్రజలను దారెత్తిస్తోంది.అదేవిధంగా ఎండలు మండిపోతుండడంతో జనం ఉదయం నుండి బయటకొచ్చే పరిస్థితి కనిపించడం లేదు.దీంతో పట్టణాల్లోని ప్రధాన రోడ్లన్ని నిర్మానుష్యంగా మారాయి.వ్యాపారసంస్థలన్నీ ప్రజలు లేక బోసిపోతున్నాయి. మరో వారం రోజుల వరకు రోహిణి కార్తె ప్రభావం ఉండే అవకాశాలు ఉన్నాయి. అప్పటివరకు ప్రజలు, పిల్లలు అధికంగా ఇంట్లో ఉండాలని అత్యవసర పనులపై బయటికి వెళ్ళితే అందుకు అనుగుణంగా రక్షణ దుస్తులు ధరించాలని వైద్యులు పేర్కొంటున్నారు. అదేవిధంగా వడదెబ్బ తలగకుండా అప్పుడప్పుడు ఓఆర్ఎస్ పాకెట్ల పొడిని నీటిలో కలుపుకుని తాగాలని సూచిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎండలు మండుతుండటంతో ప్రజలు సతమతమవుతున్నారు. అదే విధంగా ఇంట్లో ఏసీలు వేడెక్కుతున్నాయి.ఇంట్లో, బయట వేడిమితో తట్టుకోలేక వృద్ధులు, చిన్నారులు అల్లాడుతున్నారు. ఒకప్పుడు మే చివరివారం నుంచే తొలకరి వర్షాలు కురిసేవి.మూడేండ్ల నుండి పరిశీలిస్తే జూన్ చివరి వరకు కూడా వరుణదేవుడు కరుణించడం లేదు. ఆడపదడప వచ్చే తుఫాన్ ప్రభావం వల్ల వాతావరణం చల్లబడుతుంది. కాగా జూన్ 4న కేరళ లో నైరుతి రుతు పవనాలు ప్రవేశిస్తాయని నిపుణులు పేర్కొంటున్నారు. దీంతో జూన్ 8న మృగశిర కార్తె సందర్భంగా తొలకరి జల్లులు పడే అవకాశాలు ఉన్నాయని పలువురు పేర్కొంటున్నారు.ఈ క్రమంలో ప్రజలు మృగశిర కార్తె రాక కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

ఎంసెట్ ఫలితాలలో రేస్ ర్యాంకుల పంట

నవతెలంగాణ-కోదాడరూరల్

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎంసెట్ ఫలితాలలో పట్టణానికి చెందిన రేస్ ఐఐటీ మెడికల్ అకాడమీ విద్యార్థులు ర్యాంకుల గురువారం పంట పండించారు. ఎంసెట్ బైపీసీ విభాగంలో కళాశాలకు చెందిన కే.హరిణి 884 వ ర్యాంక్, డీ.మేఘన 1745 వ ర్యాంక్, సయ్యద్ మదిహ 2,382, వై సాయిశ్రీ 5,187, జి. కీర్తన 6,544, ఎస్‌కే.జార 9362 వ ర్యాంక్‌లు సాధించారు. ఎంసెట్ ఇంజనీరింగ్ విభాగంలో కే.మహాలక్ష్మి 1,523, ఈ. సాయి నికిత రెడ్డి 2,024, ఉయ్యాల అక్షర సమైక్య 2,191, ఉప్పెల సుభేష్‌రెడ్డి 2414, ఎం.విజితరోహిణి 2,524, ఎస్ .ప్రవళిక 2,771 ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ చైర్మెన్ బాణాల వసంత వెంకటరెడ్డి మాట్లాడుతూ మూడు జిల్లాల స్థాయిలో తెలంగాణ ఎంసెట్ ఫలితాలలో రేస్ కళాశాల విద్యార్థులు అత్యున్నతమైన ర్యాంకులు సాధించారని, రాష్ట్ర ,జాతీయ స్థాయి ఇంజనీరింగ్, మెడికల్ విభాగంలో ప్రతి సంవత్సరం అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తూ ర్యాంకులు సాధిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఇంకా అత్యుత్తమ ఫలితాలను సాధించుటకు కృషి చేస్తామన్నారు. ర్యాంకుల సాధనలో కృషిచేసిన అధ్యాపకులను, విద్యార్థులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె. కృష్ణారావు, కళాశాల డీన్ ఆర్కె , అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



జిల్లాస్థాయి సీఎం కప్ ఫుట్‌బాల్ క్రీడలో ఆలేరు టీం ఛాంపియన్



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఈనెల 22, 23, 24వ తేదీలలో జిల్లా స్థాయిలో జరిగిన వివిధ క్రీడలు రెసిడెన్స్ కళాశాలలో క్రీడామైదానంలో సీఎం కప్పు క్రీడా పోటీలు నిర్వహించారు.ఇందులో ఆలేరు ఫుట్బాల్ జట్టు ప్రథమ స్థానం సాధించింది.ఈ ట్రోఫిని ఆలేరు శాసనసభ్యురాలు, రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి చేతుల మీద అందుకున్నారు. గెలిచిన క్రీడాకారులను ఎంపీడీవో, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, ఎస్సై అభినందించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే పైళ్లశేఖర్‌రెడ్డి,గ్రంథాలయ చైర్మెన్‌జడల అమరేందర్, మున్సిపల్ చైర్మెన్ ఆంజనేయులు, వైస్‌చైర్మన్ చింతల కిష్టయ్య, ధనుంజయ, డీవైఎస్ఓ, కళాశాల ప్రిన్సిపాల్, నాతికృష్ణమూర్తి కో-కో సంఘం రాష్ట్ర కార్యదర్శి, డాక్టర్ స్టాలిన్‌బాబు, సీఎం కప్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పూల నాగయ్య, పాఠశాల క్రీడల కార్యదర్శి, వ్యాయామ ఉపాధ్యాయులు, బాలకిషన్, మధుసూదన్, శేఖర్, రీటా వసంతకుమారి, ప్రభ, నరేష్ నాయక్, సందీప్, పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-మిర్యాలగూడ



జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మిర్యాలగూడ మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్‌రావును శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల గోడును విని క్రమబద్ధీకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

శుక్రవారం 26 మే 2023

పద్మా అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

నల్లగొండ కలెక్టరేట్ : గణతంత్ర్య దినోత్సవం 2024కుగాను వివిధ రంగాలలోని ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం అందజేసే పద్మా అవార్డులకు సిఫార్సు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారి నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా యువజన, క్రీడలశాఖ అధికారి మాక్బుల్ అలీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు చెందిన కళారంగం, సామాజిక కార్యక్రమాలు, పబ్లిక్ అఫైర్స్ సైన్స్, టెక్నాలజీ, ట్రేడ్, ఇండస్ట్రీ, లిటరేచర్, విద్యా, క్రీడలు, సివిల్ సర్వీసులు తదితరా అంశాలలో సేవలందించిన వారు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అర్హులైన వారు పూర్తి వివరాలకు సంబంధించి 800 పదాలకు మించకుండా వారి ప్రతులను నాలుగు సెట్ల నామినేషన్ల హార్డ్, సాఫ్ట్ కాపీలు cystelangana @gmail వెబ్‌సైట్‌లో ఈనెల 29వ తేదీలోగా అప్లోడ్ చేసి జిల్లా యువజన క్రీడలశాఖ అధికారి కార్యాలయంలో సమాచారం తెలపాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు padmaawards. gov. in ను సంప్రదించాలన్నారు.

ముందంజలో మనమే

- లక్ష్యం దాటిన ధాన్యం కొనుగోళ్లు
- అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

యాసంగి సీజన్‌లో జిల్లా ఆరు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి లక్ష్యం దాటి రాష్ట్రంలో ముందజలో ఉందని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు తెలిపారు. ధాన్యం కొనుగోళ తుది దశకు చేరుకున్నట్లు, రైతులకు ఇబ్బంది లేకుండా రైస్ మిల్లర్లు మిగిలిన ధాన్యం దించుకునేందుకు సహకరించాలని అదనపు కలెక్టర్ కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో పౌర సరఫరాలశాఖ అధికారులు, డీఆర్‌డీఓ, సహకారశాఖ అధికారులు, లారీ ట్రాన్స్‌ఫోర్ట్ కాంట్రాక్టర్లు, రైస్ మిల్లర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే 79వేల మంది రైతుల నుండి ఆరు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో సుమారుగా ఇంకా 50 వేల నుండి 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉందని, ప్రతి మిల్లర్ కొనుగోలు కేంద్రం నుండి వచ్చిన ధాన్యం లారీల నుండి దిగుమతి చేసుకోవాలని సూచించారు. వాతావరణ పరిస్థితుల్లో మార్పులు సంభవించే అవకాశం వున్నట్లు, మిల్లర్‌లు ధాన్యం అన్‌లోడ్ చేసుకుంటే వారం రోజుల్లో కొనుగోలు కేంద్రాలు మూత పడతాయన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, వ్యవసాయశాఖ తాలు, రాళ్ళు లేకుండా శుభ్ర పరచిన ధాన్యం ను కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల డీఎం నాగేశ్వరరావు, డీఆర్‌డీఓ కాళిందిని, జిల్లా సహకార అధికారి శ్రీనివాస్, రైస్ మిల్లర్ అసోసియేషన్ నల్లగొండ యాధగిరి, మిర్యాలగూడ నుండి శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కిశోర్ వ్యాఖ్యలు ఖండిస్తున్నాం

- దళిత అడ్వకేట్‌పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి
- కేవీపీఎస్ జిల్లా కమిటి డిమాండ్

నవతెలంగాణ-నల్లగొండ

తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్ దళితబంధు ఎంఆర్‌పీఎస్ కొడుకులకు కూడా ఇచ్చాం అంటూ వ్యాఖ్యానించడం, దళితబంధు అవినీతిపై ప్రశ్నించినందుకు దళిత న్యాయవాది యుగేందర్‌పై ఎమ్మెల్యే అనుచరులు భౌతిక దాడికి పాల్పడడాన్ని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవిపిఎస్) జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దళిత బందులో అవినీతి జరిగిన దానిని స్వయాన ముఖ్యమంత్రి అంగీకరించారని, అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టా తన చేతిలో ఉందని ప్రకటించారని, అదే విషయాన్ని ప్రస్తావించిన దళిత న్యాయవాదిపై ఎమ్మెల్యే అనుచరులు దాడికి పాల్పడడం శోచనీయమని పేర్కొన్నారు. దళితబంధు రాజకీయాలకతీతంగా అర్హులైన దళితులందరికి ఇవ్వాలనే న్యాయమైన డిమాండ్ ప్రకారం అందరికి ఇవ్వాలని తెలిపారు. దాడిలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న న్యాయవాదికి మెరుగైన వైద్యం అందించాలని, దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. తుంగతుర్తి ఎమ్మెల్యే గ్యాదరి కిశోర్ తుంగతుర్తి నియోజకవర్గంలో శాంతిభద్రతల సమస్యను సృష్టించడం సరికాదన్నారు. ప్రశ్నిస్తున్న నాయకుల మీద, జర్నలిస్టుల మీద, మేధావుల మీద దాడులు సరికాదని పేర్కొన్నారు.

అసైన్డ్ భూమిలో అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని వినతి

- ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా ఫంక్షన్ హాల్ నిర్మాణం
- అక్రమ కట్టడాలపై నవతెలంగాణ వరుస కథనాలకు పెరుగుతున్న ఆదరణ

నవతెలంగాణ-మునుగోడు



మండల కేంద్రంలోని సర్వేనెంబర్ 78 లో గల కోట్ల విలువ చేసే అసైన్ భూమిలో ప్రభుత్వ నిబంధనాలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలను చేపట్టిన ఫంక్షన్ హాల్ కట్టడాలను కూల్చివేయాలని డిమాండ్ చేస్తూ గురువారం బీఎస్పీ నాయకులు తహసీల్దార్ కృష్ణారెడ్డికి ఆయన కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అసైన్ భూమిపై ఇచ్చిన వినతి పత్రానికి తహసీల్దార్ సానుకూలంగా స్పందించి అసైన్డ్ భూమిని స్వాధీనం చేసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బీఎస్పీ మాజీ మండల అధ్యక్షులు పందుల సూరన్న, పందుల హరీష్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఫంక్షన్ హాల్ నిర్మాణంకు ఎలాంటి అనుమతులు లేకుండా అడ్డదారుల్లో అక్రమ కట్టడాలు చేపడుతుంటే పట్టించుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తిన విధంగా వ్యవహరించడం దారుణమని మండిపడ్డారు. తక్షణమే అధికారులు స్పందించి అక్రమ కట్టడాలను కూల్చివేసి ప్రజా అవసరాల కోసం ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఎస్పీతో పాటు అఖిలపక్షాల నాయకులతో కలిసి కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. కోట్ల విలువచేసే అసైన్డ్ భూమిలో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి అక్రమ కట్టడాలు కడుతున్న ఫంక్షన్ హాల్ పై నవతెలంగాణ దినపత్రికలో వరుస కథనాలకు మండలంలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు స్పందించి అక్రమ కట్టడాలను కూల్చివేయాలని డిమాండ్ చేస్తున్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ



గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడాపోటిల్లో మొదటి బహుమతి సాదించిన కబడ్డీ క్రీడాకారులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన సర్టిఫికెట్స్ పొంది ఉద్యోగ ఉపాది రంగాల్లో రాయితీలు పొంది, ఉద్యోగాల్లో స్థిరపడవచ్చునని పేర్కొన్నారు. వ్యాయమ ఉపాద్యాయుల కోరిక మేరకు ఇండోర్ స్టేడియంలో అదునిక సోకర్యలతో కూడిన కబడ్డీ కోర్ట్ ను నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ప్రోత్సహించుటకు మండల పరిషద్ అద్యక్షురాలు నూకల సరళ హనుమంత్ రెడ్డి క్రీడా దుస్తులతో పాటు 5 వేల నగదు ప్రోత్సాహం అందించారు. మండల పరిషద్ అభివృద్ధి అధికారిణి గార్లపాటి జ్యోతి లక్ష్మి కూడా క్రీడాకారులను ప్రోత్సహించుటకు 3 వేల రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాదికారి బాలాజీ నాయక్, వ్యాయమ ఉపాద్యాయులు వెంకట రత్నం, వెంకటయ్య, వెంకటేశ్వర్లు, సైదులు పాల్గొన్నారు.

మెస్ చార్జీలు విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-దేవరకొండ



ఎస్సీ, ఎస్టీ సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత విద్యా సంవత్సరం గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో వుండే పేద, మధ్యతరగతి విద్యార్థుల మెస్ ఛార్జీలు, గత నెల సెప్టెంబర్ నుంచి ఇప్పటి వరకు నయా పైసా విడుదల చేయకుండా ఉండడం వల్ల గిరిజన విద్యార్థులనూ ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులతో పాటు వసతి గృహాల సంబంధించిన వార్డెన్లు కూడా తలకు మించిన అప్పులు తెచ్చి సంక్షేమ వసతి గృహాలు నడిపినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించకపోడం చాలా బాధాకరం అన్నారు. గత విద్యా సంవత్సరం ముగిసిన ప్రభుత్వం ఎలాంటి మెస్ చార్జీలు విడుదల చేయకపోవడం, మళ్ళీ నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్నా ప్రభుత్వాన్నికి ముందు చూపు లేకుండా పోయిందని తెలిపారు. తక్షణమే బకాయిలో వున్న మెస్ చార్జీలు విడుదల చేయాలని, లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో దేవరకొండ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు రమావత్ లక్ష్మణ్, బుడిగ వెంకటేష్, సైదులు, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ఇండ్లు, స్థలాలు ఇవ్వాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



అర్హులైన పేదలందరికీ ఇండ్లు, స్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) నల్లగొండ పట్టణ కమిటీ సభ్యురాలు భూతం అరుణకుమారి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు ఇండ్లు, స్థలాలు ఇవ్వాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ఇన్వర్డ్ సెక్షన్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నల్లగొండలో గత 30 ఏండ్లుగా నివసిస్తున్న వారికి ఇండ్లు లేక కిరాయికి ఉంటూ ఎన్నో అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు సల్వాది నాగమణి, సుకన్య, అంజమ్మ, శ్రీదేవి, నరేష్, రాణి, యాదమ్మ, మహేష్, కోటేష్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఎంసెట్ ఫలితాల్లో కేఎల్ఎన్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎంసెట్ ఫలితాల్లో పట్టణంలోని కేఎల్ఎన్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించి అగ్రభాగాన నిలిచారు. కళాశాలకు చెందిన వీ.పూజ శ్రీ 1,089, ఆర్.అక్షయ 1,452, సిహెచ్. సుజిత్‌రెడ్డి 4,695, ఏ.సాయి విశ్వ 5,350, ఎం.తపస్వి 5,830, ఎం.శ్రీజ 6,252, ఆర్.అఖిల 6,972 ర్యాంకులు సాధించారని కళాశాల కరస్పాండెంట్ బీ.కిరణ్‌కుమార్ తెలిపారు. 10,000 లోపు పదిమందిచ 20 వేలలోపు 20 మంది ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయనతో పాటు డైరెక్టర్లు టీ.నరేందర్‌రెడ్డి, పీఎల్ఎన్. రెడ్డి, హనుమంతరెడ్డి అభినందించారు.

ఎంసెట్‌లో ర్యాకులు సాధించిన సినాప్సి విద్యార్థులు

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఎంసెట్ ఫలితాల్లో సినాప్సి కళాశాల విద్యార్థులు మంచిర్యాకులు సాధించారు. కళాశాలకు చెందిన సిద్దేశ్వరరెడ్డి 1,469, సిహెచ్.మహిమ గ్రేసి 7,683, ఆర్. నరేందర్ 1,1879 ర్యాంకులు సాధించారని డైరెక్టర్లు టీ. సురేందర్‌రెడ్డి, జే.గిరిధర్‌రెడ్డి తెలిపారు. వీరితోపాటు 20వేలలోపు 14 మంది 30 వేలలోపు 26 మంది ర్యాంకులు సాధించారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారు అభినందించారు.

దశాబ్ది ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ



తెలంగాణ రాష్ట్ర అవగరణ దశాబ్ది ఉత్సవాలకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను మున్సిపల్ కమిషనర్ ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలపై సమీక్ష గురువారం స్థానిక మున్సిపల్ మందిరంలో మున్సిపల్ అధికారులతో పాటు శానిటరీ ఇన్స్‌పెక్టర్‌లు, జవాన్లు, వర్క్ ఇన్స్‌పెక్టర్లు, టౌన్ ప్లానింగ్‌లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. జూన్ 2వ తేదీ నుండి 22వ తేదీ వరకు జరగబోయే తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఏర్పాట్లు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి చేయాలన్నారు. సిబ్బంది పట్టణంలోని ప్రతి రహదారిలో ప్రతి ఆఫీసుల దగ్గర పారిశుభ్రత పనులు చేపట్టాలని చెప్పారు. ఈ సమీక్షలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అహ్మద్, ఈఈ రాములు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

- ఇరిగేషన్ డీఈ జనార్దన్

నవతెలంగాణ-మిర్యాలగూడ

బఫర్ జోన్, చెరువు శిఖం, ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ సబ్ డివిజనల్ ఇంజనీర్ జనార్ధన్ హెచ్చరించారు. గురువారం పందిళ్ళపల్లి చెరువును ఆయన సందర్శించి ఆక్రమణలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పందిళ్ళపల్లి చెరువు ఆక్రమణ గురవుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, బఫర్‌జోన్, చెరువు శిఖం, ప్రభుత్వ స్థలం ఆక్రమించకూడదని అది చట్టం వ్యతిరేకమని చెప్పారు. గతంలో చెరుశిఖమును ఆక్రమించిన వారిపై కేసు నమోదు చేశామని గుర్తు చేశారు. బఫర్ జోన్ 30 మీటర్లు, చెరువు బఫర్ జోన్ 9 మీటర్లు గతంలో ఆక్రమించుకున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకున్నామన్నారు. ఆక్రమణ చేస్తే ఆక్రమణలు తొలగించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. రైతులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని కోరారు.

ఎంసెట్‌లో గౌతమి సంచలన ఫలితాలు


నవతెలంగాణ-నల్లగొండ



గురువారం ప్రకటించిన ఎంసెట్ 2023 ఫలితాలలో నల్లగొండ గౌతమి విద్యాసంస్థలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాదించి ఉమ్మడి నల్లగొండ జిల్లాకి వన్నె తెచ్చారు. ఇంజనీరింగ్ విభాగంలో వి. ఉమా మహేష్ 1241, యం.స్వాతీ 1259, సుఫియా తబస్సుమ్ 2179, కె. సోని 4407, కె. ఆక్షిత 4436, జె. రోహిత్ రెడ్డి 5415, యస్. ప్రజ్ఞా రెడ్డి 6914, యస్. ప్రతిభ 8639, బి. సాత్విక్ రెడ్డి 9111, ఎ.సౌమిత్ రెడ్డి 9166, వి. జ్యోతిష్ కుమార్ 9944, యం. పావని 10752, యం. అక్షిత 11198, మార్కులు, అగ్రికల్చర్ విభాగంలో లో నిషాత్ ఫాతిమా 7144, ఎ. పూజిత 8011 వంటి అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. ఇట్టి ఫలితాలు సాదించిన విద్యార్థులకు తోడ్పడిన అధ్యాపకులకు గౌతమి విద్యాసంస్థల డైరెక్టర్లు కాసర్ల వెంకట్‌రెడ్డి, చల్లా వెంకటరమణ, కొమ్మిడి రఘుపాల్‌రెడ్డి, పుట్ట వెంకటరమణారెడ్డిలు అభినందించారు.

బాక్సింగ్‌లో బంగారు పతకం

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఈనెల 24న నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి సీఎం కప్‌లో బాక్సింగ్ పోటీల్లో మిర్యాలగూడ పట్టణానికి చెందిన గుణాకర్ బంగారు పథకం సాధించారు. హైదరాబాదులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనాడు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన గుణాకర్‌ను గురువారం క్యాంప్ కార్యాలయంలో ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ చిట్టిబాబు నాయక్, ఎన్‌బీఆర్ ఫౌండేషన చైర్మెన్ నల్లమోతు సిద్ధార్థ, బాక్సింగ్ కోచ్ రవీందర్ అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి గుర్తింపు తీసుకురావాలని కోరారు.

చలకుర్తిలో జోరుగా పారిశుద్ధ్య పనులు

నవతెలంగాణ-పెద్దవూర

గ్రామ పంచాయతీలకు పెండింగ్‌లో ఉన్న నిధులు మంజూరు కావడంతో ఆయా గ్రామాల్లో పారిశుద్య పనులు చేపడుతున్నారు. గురువారం చలకుర్తి గ్రామంలో సర్పంచ్ తుమ్మలపల్లి లలిత వెంకట్‌రెడ్డి మురుగు కాలువల్లో చెత్తను, మట్టిని సిబ్బంది చేపడుతున్న పనులను దగ్గరవుండి పర్యవేక్షించారు. గత రెండేళ్లుగా గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులు రాకపోవడంతో గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు పూర్తిగా నిలిచి పోయాయి. దాంతో గ్రామాల్లో దుర్వాసతో కంపు కొడుతున్నాయి. ప్రభుత్వం పెండింగు నిధులు విడుదల చేయడంతో సర్పంచులు పారిశుద్ధ్య పనులతో బిజీగా ఉన్నారు. గ్రామాలను పరిశుభ్రాంగా ఉంచేందుకు చర్యలు చేపడుతున్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నకిరేకల్



పట్టణంలోని చీమలగడ్డ ఎస్సీ కాలనీకి చెందిన డీ.ప్రసాద్ అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దహన సంస్కారం నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఎంజీయూలో రెండవ రోజు న్యాక్ సభ్యుల పర్యటన

- ఆసనాలతో చమత్కరింపు..హెల్త్ సెంటర్ తనిఖీ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం రెండవ విడత నేషనల్ అసెస్మెంట్ అక్రిడేషన్ కౌన్సిల్ సభ్యులు రెండవ రోజు గురువారం హల్ చల్ సృష్టించారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ప్రక్రియలో భాగంగా మొదట క్రీడా మైదానాలను, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను సందర్శించి ఆ విభాగం కార్యకలాపాలను అడిగి తెలుసుకున్నారు. ఐదు సంవత్సరాలలో జరిగిన అంతర కళాశాలల పోటీలను, పోటీలలో ఎంపికైన విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మంచి సదుపాయాలను కల్పించడంతోపాటు నాణ్యమైన క్రీడాకారులను తయారు చేయడానికి కావలసిన తగు సలహాలను సూచించారు.

ఆసనాలతో చమత్కరింపు.. హెల్త్ సెంటర్ తనిఖీ

అటు పెమ్మట నూతనంగా ప్రారంభించిన యోగా తరగతులను పరిశీలించి విద్యార్థులతో పాటు ఆసనాలను వేసి చమత్కరించారు. అనంతరం జాతీయ సేవా పథకం కార్యక్రమాలను పరిశీలించారు. జాతీయస్థాయిలో రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన ఈ విభాగం మరిన్ని వినూత్నమైన సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని సూచించారు. నూతనంగా ప్రారంభించిన సహాయం కౌన్సిలింగ్ సెంటర్‌ను సందర్శించి విద్యార్థుల్లో నెలకొన్న ఒత్తిడి ఆందోళనలు, అపసవ్య ధోరణలను చీకటి అధిగమించే మనోధైర్యాన్ని ఇచ్చే ప్రణాళికలు రచించాలని సూచించారు. విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసిన ఓబిసి సెల్, ఎస్సీ ఎస్టీ సెల్, ప్రజా సంబంధాల అధికారి, స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్, దివ్యాంగుల సెల్ , మైనారిటీ సెల్ పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి విభాగం వారు చేపట్టిన కార్యక్రమాలను విధిగా రికార్డు చేసి డాక్యుమెంట్ రూపంలో పరచాల్సిన అవసరం ఉందన్నారు. పరిశీలనలో భాగంగా వసతి గృహాలను హెల్త్ సెంటర్‌ను సందర్శించి అక్కడ సదుపాయాలను తనిఖీ చేశారు. తదనంతరం ఐక్యూ ఏసీ కార్యాలయాన్ని సందర్శించి కార్యకలాపాలను క్షుణ్ణంగా పరిశీలించి సభ్యులకు తగు సూచనలు సలహాలు అందించారు. అటు తరువాత పూర్వ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రస్తుతం అభ్యసిస్తున్న విద్యార్థులతో సభ్యులు ముచ్చటించారు. గతంలో కళాశాలలో నెలకొన్న పరిస్థితులు సమస్యలు సదుపాయాలు, విద్యాలయం తోడ్పాటు, అధ్యాపకుల ప్రవర్తన తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన పూర్వ విద్యార్థులతో కళాశాల ప్రాంగణం అంతా కళకళలాడింది. ఈ కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మా కృష్ణారావు, ఓఎస్‌డీ ఆచార్య అల్వాల రవి, ఆచార్య రేఖ, డాక్టర్ మద్దిలేటి డాక్టర్ ఉపేందర్‌రెడ్డి డాక్టర్ ప్రేమ్ సాగర్, డాక్టర్ కొప్పుల అంజిరెడ్డి, డాక్టర్ ఆకుల రవి, ఐక్యూ ఏసీ డైరెక్టర్ డాక్టర్ కౌతా శ్రీదేవి, కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీప్రభ , ఆచార్య బీ.సరిత తదితరులు పాల్గొన్నారు.

జూన్ 5 నుండి రెండో విడత గొర్రెల పంపిణీ

- ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



జూన్ 5వ తేదీ నుండి రెండో విడత గొర్రెల యూనిట్లు పంపిణీ చేయనున్నట్లు నార్కట్‌పల్లి ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని మాంద్ర గ్రామంలో యాదవులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కులవృత్తులను ప్రోత్సహిస్తున్న ఘనత కేవలం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా అన్ని కులాలకు కేసీఆర్ ప్రభుత్వం చేయుతనిస్తుందన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు కుల వృత్తులను ప్రోత్సహించాలని గొర్రెల పంపిణీ, ఉచిత చేప పిల్లల పంపిణీ వంటి కార్యక్రమాలు కేవలం కేసీఅర్‌తోనే సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొండ సౌమ్య రమేష్, ఉపసర్పంచ్ చేతరాజు రమేష్, గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడు కన్నె బోయిన వెంకన్న యాదవ్, తరాల శ్రీశైలం, లబ్దిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కుంకుడు చెట్టు తండాలో తాగునీటి ఇబ్బందులు

- పంచాయతీ బోరు సొంత అవసరాలకు వినియోగం
- పిర్యాదు చేసినా పట్టించు కొని అధికారులు

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని కుంకుడు చెట్టు తండాలో తాగునీటి అవసరాల కోసం గత ఎంపీపీ వస్థపురి మల్లిక ఎంపీపీ నిధులతో ఐదేండ్ల క్రితం గ్రామానికి చెందిన రమావత్ సక్కు ఇంటి స్థలంలో అప్పట్లో గ్రామ పంచాయతీ తీర్మానం చేసి గ్రామస్థుల కోరిక మేరకు మూడు లక్షల రూపాయలతో బోరు వేయించారు. ప్రభుత్వ భూమిలో బోరు వేయవలసి ఉండగా గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇంటి స్థలంలో వేశారు. ఇప్పుడు అతడు ఆబోరులో సొంతంగా మోటార్ బిగించి సొంత అవసరాలకు వాడుకుంటున్నారు. ఆతరువాత ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో మోటార్ బిగించిలేదు. ఎన్నికలు అయి పోయాక కూడా మోటర్ బిగించలేదు. దీంతో ఈ వేసవి కాలంలో తాగునీళ్ల లేక తండా వాసులు ఇబ్బందులు పడుతున్నారు. రమావత్ సక్కు గత నాలుగేండ్లుగా ప్రభుత్వ బోరులో మోటార్ బిగించి సొంతగా వాడుకుంటున్నాడని గ్రామస్తులు ఆరోపించారు. ఈ విషయమై అప్పటి ఎంపీడీఓ దుబ్బ శ్యామ్‌కు పిర్యాదు చేశారు. అయినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామనికి చెందిన సర్పంచ్ సలహాదారులు రమావత్ చందు నాయక్ తెలిపారు. అదిఇలా ఉండగా గత నెల క్రితం జెడ్పీటీసీ నిధులతో గ్రామంలో తాగునీటి అవసరాలకు వేసిన బోరు కూడా గ్రామానికి చెందిన మార్కెట్ డైరెక్టర్ వ్యవసాయ భూమిలో వేసినట్లు సమాచారం. ఈ రెండు బోర్లు గ్రామంలో తాగునీళ్ల అవసరాలకు వేశారు. ప్రభుత్వ భూమిలో వేయాల్సిన బోర్లు బీఆర్ఎస్ నాయకుల ఇంటి స్థలాలలో, వ్యవసాయ భూముల్లో వేశారని గ్రామంలో చర్చ జరుగుతొంది. ప్రజల అవసరాలకు వేయాల్సిన బోర్లు అధికార పార్టీ నాయకులు వ్యవసాయ భూముల్లో వేసుకున్నారు. దీనిపై అధికారులు తక్షణమే పరిశీలించి బోర్లకు చేతిపంపులు బిగించి తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని తండా ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో కలెక్టర్‌కు పిర్యాదు చేస్తామని తండా ప్రజలు చెబుతున్నారు.

ఎంసెట్ ఫలితాల్లో జిల్లా చరిత్రను తిరగరాసిన ప్రగతి కళాశాల

నవతెలంగాణ-నల్లగొండ



విద్యార్థులు

గురువారం ప్రకటించిన ఎంసెట్ 2023 ఫలితాలలో నల్లగొండ పట్టణంలోని ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి నల్లగొండ జిల్లాలో ఏ కళాశాల సాధించలేని విధంగా ర్యాంకులు సాధించి జిల్లా చరిత్రను తిరగరాశారు. కళాశాలకు చెందిన వీ. సిరి - 800 ర్యాంకును సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. అదే విధంగా సిహెచ్. రూప - 1310, బి. శ్రీలేఖ - 1856, అభియాకౌసర్ -3291, ఎం. మనోజ్కుమార్ -3792, బీ. దివ్య -3,858, ఎస్. సంతోషిని -4,093, కే.సాయికృష్ణ -4,895, ఎస్. నికిత - 4,974, ఆర్. చరణ్ ప్రకాష్ -5,023, కే. సాయిచరణ్ - 5029, పి. కీర్తన -5755, కె. నయన -6076, వై. సాయికిరణ్ రెడ్డి -6527, యస్. అఖిల - 6,905, డి. నవ్య -6,974, ఆర్. అవినాష్ -7,169, ఎం. సుధీక్ష - 7,510, 7,649, పి. సాయిరామ్ గౌడ్ -7,679, వై. ఇందుశ్రీ -8,038, బీ.సూర్యతేజ - 8,118, పి. సింధు- 8,257, బీ. శ్రీనిధి-8,384, కే. గోపిచంద్ - 8,533, ఎస్. రూపాంజలి -9,969 వరుస ర్యాంకులు సాధించి ప్రగతి జూనియర్ కళాశాలను జిల్లాలో అగ్రగామి కళాశాలగా నిలిపారు. 15 వేలలోపు ర్యాంకులు మొత్తం 54 మంది సాధించి కళాశాలను జిల్లాలో అగ్రగామి కళాశాలగా నిలిపారు. ఈ సందర్భంగా గురువారం ఉత్తమ ప్రతిభ కనబరిచిన కళాశాల విద్యార్థులను వారి తల్లిదండ్రులను అందుకు సహకరించిన అధ్యాపక బృందానికి కళాశాల చైర్మెన్ చందాకృష్ణమూర్తి, డైరెక్టర్లు ఎ. నరేందర్ బాబు, ఎన్. శశిధర్‌రావు, శ్రీ చందా శ్రీనివాస్, పైళ్ళ రమేష్ రెడ్డి అభినందనలు తెలిపారు. పట్టుదల, క్రమశిక్షణతో కూడిన ప్రణాళికబద్ధమైన విద్యాబోధన, అంకితభావం కలిగిన యాజమాన్యం, అధ్యాపకబృందం కృషివలన ఉత్తమ ఫలితాలు సాధించినట్టు ప్రిన్సిపల్ తెలిపారు.



టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా నారాయణ

నవతెలంగాణ-మోతె



తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శిగా మండలపరిధిలోని రాఘవపురం గ్రామానికి చెందిన భయ్యా నారాయణ రెండోసారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఈయన టీడీపీ హయాంలో ఎంపీపీగా ,జెడ్పీటీసీ మండలానికి సేవలందించారు.

పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

నవతెలంగాణ-పాలకీడు

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు అండగా నిలుస్తుందని బీఆర్ఎస్ పార్టీ పాలకీడు మండల అధ్యక్షుడు, గుడుగుంట్ల పాలెం గ్రామ సర్పంచ్ కిష్టపాటి అంజిరెడ్డి అన్నారు. గురువారం గుడుగంట్లపాలెం గ్రామానికి చెందిన గుండ్ర నాగమణికి రూ.36 వేల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కుని అందించారు. గత ప్రభుత్వాలలో అస్సలు సీఎం సహాయ నిధి అనే పథకం వుందనికూడ ప్రజలకు తెలియదన్నారు. ఎమ్మెల్యే సైదిరెడ్డి చొరవతో మండలంలో సీఎంఆర్ఎఫ్‌కు ప్రతి ఒక్కరికి, సహాయం అందించగలిగామని తెలిపారు.





ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

● అభయాంజనేయ స్వామికి ప్రత్యేకపూజలు

నవతెలంగాణ-చివ్వెంల

ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఎంపీపీ ధరావత్ కుమారిబాబునాయక్ అన్నారు. గురువారం మండలంలోని బాద్యాతండాలో అభయాంజనేయ స్వామి, ఆలయంలో, బొడ్రాయి వద్ద ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తండా ప్రజలందరూ కలిసి ఇలాంటి పండుగలు చేసుకోవడం సంతోషంగా ఉందని, ఐకమత్యంతో కలిసిమెలిసి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ధరావత్ బాబునాయక్,బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సైదా నాయక్,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సురేష్‌నాయక్, లాలునాయక్,లింగానాయక్, నాగునాయక్, నగేష్‌నాయక్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు సన్మానం

నవతెలంగాణ-మోతె

జూనియర్ కార్యదర్శులను రెగ్యులర్ చేయుటకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేయడంతో మండలపరిధిలోని సిరికొండ పీఏసీఎస్ ఆవరణలో గురువారం ఎమ్మెల్యే బొల్లంమల్లయ్యయాదవ్‌కు వారు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు .అవుట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులతో పాటు రెగ్యులర్ చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు సొందు సతీష్‌రెడ్డి, పూర్ణచందర్,సురేష్, తిరుపతి, మురళి, సంపత్, నాగలక్ష్మి, సింధు పాల్గొన్నారు.



పారిశుధ్య పనుల పరిశీలన

నవతెలంగాణ-తిరుమలగిరి

పారిశుధ్య వారోత్సవాల సందర్భంగా గురువారం పదవ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ రజినిరాజశేఖర్ అధ్యక్షతన కమిషనర్ దండు శ్రీనివాస్ పారిశుధ్య పనులు చేయించారు. కంపచెట్లనుతొలగించారు. మురికికాలువలో పూడిక తీయించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ ఎర్ర సోమయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన జుజ్జురి రమేష్ జిల్లా కేంద్రంలోనీ సిటీ న్యూరో హాస్పిటల్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతున వారిని బుధవారం పరామర్శించి తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశాల మేరకు సర్పంచ్ కనకటిసునీత వెంకన్న రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ జక్కి పరమేష్,ఉప సర్పంచ్ మన్నెం రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు పెద్దింటి మధు, కాట్ల సైదులు, తదితరులు పాల్గొన్నారు.



ఊరు పండుగలు గ్రామీణులకు నూతన ఉత్తేజాన్ని ఇస్తాయి

● ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

● దేవాలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

ఊర్లలో నిర్వహించే బొడ్రాయి, గ్రామదేవతల పండగలు గ్రామీణులకు నూతన ఉత్తేజాన్ని ఇస్తాయని, ఆధ్యాత్మిక చింతన పెంపొందడం వల్ల మానసిక ప్రశాంతత పెరుగుతుందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని బోగారం గ్రామంలో గురువారం నిర్వహించిన బొడ్రాయి, శ్రీ సీతారామచంద్ర స్వామి ధ్వజస్తంభం, శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవానికి ఎమ్మెల్యే హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ దేవతలకు మహిళలు బోనాల సమర్పించారు. అనంతరం దేవాలయాల అభివృద్ధికి రూ.1,00,116 ల విరాళాన్ని దేవాలయ కమిటీకి అందజేశారు. గ్రామ సర్పంచ్ అంతటి పద్మ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి, జెడ్పీటీసీ పున్న లక్ష్మి, ఎంపీటీసీ గోగు పద్మ, మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్, ఉపసర్పంచ్ జెళ్ళ శ్రీనివాస్, నాయకులు పోచబోయిన మల్లేష్, బొక్క పురుషోత్తం రెడ్డి, గుర్రం వెంకట రమణ, గోగు వెంకట రమణ, పబ్బు ధనంజయ, తెల్సూరి మల్లేశం, బొడ్డుపల్లి లింగయ్య, నరేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు పట్టణబంద్‌ను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి



పట్టణంలో శుక్రవారం నిర్వహించనున్న పట్టణబంద్‌ను జయప్రదం చేయాలని అఖిలపక్ష నాయకులు కోరారు. మండలకేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజలారా, ప్రజాస్వామిక వాదులారా తిరుమలగిరి మండలాన్ని రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించిన తర్వాత దళిత బంధు పథకం అమలు చేస్తున్న సందర్భంలో జరిగిన అవినీతిని ప్రశ్నించినందుకు బీజేపీ, కాంగ్రెస్, అఖిలపక్షం ఎమ్మార్పీఎస్ నా కొడుకులకు కూడ దళితబంధు వచ్చిందని పరుషపదజాలాన్ని ఉపయోగించిన తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ నిరసన తెలిపిన అఖిలపక్ష నాయకులను పోలీసులు అరెస్టు చేశారన్నారు. అరెస్టులను నిరసిస్తూ నేడు ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించనున్న బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంఎస్‌పీ ఉమ్మడి నల్లగొండ ఇన్‌చార్జి కందుకూరి సోమన్న,కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎలిసోజు నరేష్, బీజేపీ జిల్లా నాయకులు దీన్‌దయాళ్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కడెం లింగయ్య,మహాజన సోషలిస్టు పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా కమిటీ సీనియర్ నాయకులుకందుకూరి శ్రీను మాదిగ, ఎంఎస్‌పీ జిల్లా నాయకులు మొల్కాపురి రాంబాబు,ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలు మహరాజ్, డీఎస్పీ జిల్లా కోశాధికారి పేరాల శ్రీను,బీఎస్పీ తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాంబాబు,పేరాల వీరేష్, కాంగ్రెస్ మండల నాయకులు కందుకూరి శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ తిరుమలగిరి మండల నాయకులు చింత పరమేష్,వైఎస్ఆర్‌టీపీ తుంగతుర్తి మండల అధ్యక్షులు కుక్కల సోమేష్,సీపీయూఎస్ఐ నాయకులు, బీఎస్పీ తిరుమలగిరి మండల అధ్యక్షులు మల్లేపాక కృష్ణ,బీఎస్పీ తిరుమలగిరి మున్సిపాలిటీ అధ్యక్షులు ఊడుగు సుధాకర్, బీఎస్పీ మండల నాయకులు ఎర్ర యాకూబ్,పేరాల వీరేష్, బీఎస్పీ నాగారం మండల కార్యదర్శి పేరాల శ్రీను, బీఎస్పీ నాగారం మండల నాయకులు శేఖర్, డీఎస్పీ జాజిరెడ్డిగూడెం మండల అధ్యక్షులు ప్రవీణ్, డీఎస్పీ జాజిరెడ్డిగూడెం మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధిలో రాణించాలి

● ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్



యువత ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగం కోసం వేచిచూసి సమయాన్ని వృధా చేసుకోకుండా తమకున్న నైపుణ్యాన్ని ఉపయోగించి స్వయం ఉపాధిలో రాణించాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్‌లో దిగ్విజయంగా నడుస్తున్న తారా టీ స్టాల్ యాజమాన్యం నూతనంగా ఏర్పాటు చేసిన తార హోటల్‌ను ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ నయీమ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యత, నమ్మకమైన సేవలందించి వారి మన్ననలు పొందినప్పుడే వ్యాపారం అభివృద్ధి చెందుతుందన్నారు. తాను ఉపాధి పొందుతూ ఇతరులకు ఉపాధి కల్పిస్తున్న తార హోటల్స్ యాజమాన్యంను ఈ సందర్భంగా వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో షేక్ నయీమ్, బాబా, అలీం, షేక్ అతహర్ బాబా, అబ్బా, మదన్‌గౌడ్, అతహర్, నజీర్, ఆరిఫ్, ఫాయిమ్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ రైతుసంక్షేమ ప్రభుత్వం



నవతెలంగాణ-మోతె

తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం సిరికొండ పీఏసీఎస్ పరిధిలోని రాఘవపురం ఎక్స్‌రోడ్డు వద్ద రూ.10.50లక్షలతో నిర్మించిన స్టోరేజీరూమ్‌ను సిరికొండలో 500 మెట్రిక్ టన్నుల రూ.38.50 లక్షలతో నిర్మించిన గోదామును ఆయన ప్రారంభించారు. రూ.30 లక్షలతో నిర్మించే రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కల్యాణలక్ష్మీ,షాదీముబారక్,సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేసి మాట్లాడారు. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు .తెలంగాణలో అన్ని వర్గాలకు మేలు చేయడమే తమ ప్రభుత్వధ్యేయమన్నారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిరికొండ పీఏసీఎస్ చైర్మెన్ కొండపల్లి వెంకటరెడ్డి,సర్పంచ్ నూకల సావిత్రమ్మ, మండలఅధ్యక్షులు శీలం సైదులు, మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి,సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షులు పొనుగోటి నర్సింహారావు, ఎంపీటీసీల ఫోరంమండల అధ్యక్షులు కాంపాటి వెంకన్న,నల్లగొండ డీసీసీబీ సీఈఓ. మదన్మోహన్, డీజీఎం అశోక్,డీఏఓ రామారావునాయక్,సూర్యాపేట బ్రాంచ్ మేనేజర్ అలీముద్దీన్,ఏవో అరుణ ,బ్యాంకు డైరెక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు,పీఏసీఎస్ ఉపచైర్మెన్ మదార్, సీఈఓ బాణాల అనంతరెడ్డి, సిబ్బంది శ్రీను,మధు,సతీష్ పాల్గొన్నారు.

మిల్లర్లతో అదనపు కలెక్టర్ సమావేశం

నవతెలంగాణ-భువనగిరి రూరల్



యాదాద్రి భువనగిరి జిల్లాలో ధాన్యం కొనుగోలులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి మిల్లర్లకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో మిల్లర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైస్‌మిల్లుల వద్ద లోడింగ్, అన్‌లోడింగ్ సమస్య రాకుండా అధికసంఖ్యలో హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మిల్లర్లు ధాన్యానికి ఏ విధమైన కొర్రీలు పెట్టకుండా, తరుగు తీయకుండా జాప్యం లేకుండా దిగుబడి చేసుకొని, అవకతవకలు జరగకుండా జిల్లాయంత్రాంగానికి సహకరించాలని కోరారు. వచ్చిన ధాన్యానికి ట్యాబ్ ఎంట్రీ త్వరితగతిన పూర్తి చేసి, ధాన్యం చెల్లింపులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. రైతులకు కనీసం మద్దతు ధర సకాలంలో అందేలా చూడాలని కోరారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల మిల్లర్లతో జూ మీటింగ్ నిర్వహించి ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకు 325 కొనుగోలు కేంద్రాల ద్వారా రెండు లక్షలా 37,292 మెట్రిక్ ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేసి మిల్లులకు తరలించామన్నారు. రైస్‌మిల్లులలో ఎటువంటి జాప్యం లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

అసెంబ్లీ సీట్లలో మూడుసీట్లు బీసీలకు కేటాయించాలి

నవతెలంగాణ-అర్వపల్లి



పార్లమెంటు నియోజకవర్గంలోని అసెంబ్లీ సీట్లలో మూడు సీట్లు బీసీలకు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలకేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన బడుగు, బలహీన వర్గాలు అదేవిధంగా జనాభాలో సగభాగం ఉన్న బీసీలకు చట్టసభల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఏ రాజకీయ పార్టీ అయితే బీసీలను జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయిస్తాయో ఆ పార్టీలను బీసీలు బ్రహ్మరథం పట్టి అధికారాన్ని చేతిలో పెడ్తాయన్నారు. అధికారం కోసం బీసీలోని కులాలు సంఘటితమై ఐక్య ఉద్యమాలు చేసి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీపై బీసీ జెండా ఎగరేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ కులసంఘాల నాయకులు గుండెబోయిన ఆంజనేయులుయాదవ్, కనుక నాగరాజు,వంగరి బ్రహ్మం, కనుక మహేష్, మేడిపల్లి వేణు, మాదగాని సతీష్,ఎంసీపీఐ డివిజన్ ఇన్‌చార్జి ఈదుల వీరపాపయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరురూరల్



మండలంలోని శారాజీపేట గ్రామానికి చెందిన పుట్టల రామక్క ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబసభ్యులను బీర్లా ఫౌండేషన్ చైర్మెన్ బీర్ల ఐలయ్య గురువారం పరామర్శించారు. 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కంతినాగరాజు,ఉపాధ్యక్షుడు నాగరాజు, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు చిలుకు కిష్టయ్య, నాయకులు వెంకటేష్,రవి,లాలుప్రసాద్, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-మేళ్ళచెర్వు

మండలకేంద్రంలోని 8, 9 వార్డులలో కరెంటు సమస్యను వెంటనే పరిష్కరించాలని కరెంటు ఆఫీసు ముందు గురువారం సీపీఐ(ఎం) నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వట్టెపు సైదులు పాల్గొని మాట్లాడారు. ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ కాలిపోవటం ద్వారా పేదల ఇండ్లలో టీవీలు, ఫ్యాన్లు, ఇంట్లో అనేక రకాల సామానులు కాలిపోవటం జరిగిందని తెలిపారు. లో వోల్టేజి సమస్యలతో గత రెండు సార్లు ట్రాన్స్‌ఫారం పేలిని అధికారులు ఏమాత్రం పట్టించుకోవటం లేదని విమర్శించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ట్రాన్సారంహెల్త్ సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి వట్టెపు సైదులు, సైదిరెడ్డి, వెంకయ్య, కృష్ణారెడ్డి, మదర్, దస్తగిరి, మహిళలు పాల్గొన్నారు.

లింగగిరి దేవాలయ భూముల కౌలు బహిరంగ వేలం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

హుజూర్‌నగర్ మండలంలోని లింగగిరి గ్రామంలో గల శ్రీ సీతారామచంద్రస్వామి వారికి చెందిన వ్యవసాయ భూముల విస్తీర్ణం 28.38లను 2023-24 సంవత్సరమునకు కౌలుకు ఇచ్చుటకు బహిరంగ వేలం నిర్వహించగా రూ.8,05,000 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. గురువారం లింగగిరి దేవాలయ భూముల కౌలు బహిరంగ వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండారెడ్డి వివరాలు వెల్లడించారు. గత సంవత్సరం ఈ భూమికి కౌలు 6,52,000 ఆదాయము వచ్చింది. గత సంవత్సరం కంటే 1,53,000లు ఆదాయం పెరిగినట్టు పేర్కొన్నారు. ఈ వేలంలో గ్రామ సర్పంచ్ కర్నాటి అంజిరెడ్డి, దేవాలయ చైర్మన్ బిక్షమాచారి, ఆలయ అర్చకుడు దామోదరాచార్యులు, రాఘవయ్య, కిరణ్‌కుమార్, నాగేంద్రబాబు, రాజు, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ఐక్యమత్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ట్రాక్టర్ మెకానిక్‌లందరూ ఐక్యమత్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలని ఆ సంఘం నియోజకవర్గ కార్మిక సంఘం అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్ అన్నారు. హుజూర్‌నగర్ మఠంపల్లి మేళ్లచెరువు కీదవారిగూడెం ట్రాక్టర్ మెకానిక్‌ల సమావేశం గురువారం పట్టణంలోని వర్తక సంఘం భవనంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ఇస్తున్న ఇన్సూరెన్స్ పథకం ఉపయోగించుకోవాలన్నారు. ఎమ్మెల్యే సైదిరెడ్డి మెకానిక్ ఇంజనీరింగ్ ఆటోమొబైల్ భవన నిర్మాణానికి మూడు లక్షల రూపాయలు మంజూరు చేశారని, అదేవిధంగా నేరేడుచర్లకు ఆటోనగర్ వద్ద 11 ఎకరాల స్థలానికి కేటాయించినట్లు తెలిపారు. ట్రాక్టర్ మెకానికులకు అన్ని ప్రభుత్వ పథకాలు వర్తించేలా కృషి చేస్తామని, వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో జానకి రామయ్య, గుడిపాటి అనిల్, కొమ్ము నరసింహారావు, వెంకన్న, శ్రీను, జానయ్య, కాశయ్య , రాంబాబు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పొడి చెత్తను ఆర్‌ఆర్‌ఆర్‌సెంటర్‌కు ఇవ్వండి..నగదు పొందండి

నవతెలంగాణ-సూర్యాపేట

శనివారం నుండి వారానికి ఒక్క రోజు నిర్వహించే ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్లకు అందించి కిలో ఒక్కంటికి రూ.5 పొందాలని 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ తెలిపారు. గురువారం స్థానిక వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కమిషనర్ రామాంజుల రెడ్డి సూచనల మేరకు నిర్వహిస్తున్న పొడి చెత్త కొనుగోలు కార్యక్రమం విద్యానగర్ 45 వ వార్డులో విజయవంతం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. గృహ,వ్యాపార,వాణిజ్య యజమానులు తమ ఇంట్లోని పొడిచెత్తకు సంబంధించిన నోట్‌బుక్స్, ప్లాస్టిక్ వస్తువులు,పాత చెప్పులు, పాత బట్టలు, బాటిల్స్, కాగితాలను, రేకులు, ఇతరత్రా పొడి చెత్త వస్తువులను వారి వారి ఇంట్లో భద్రపరిచి వార్డులోని ప్రధాన సెంటర్‌లో అందించి నగదు పొందాలని కోరారు. తడిచెత్తను మున్సిపల్ ట్రాక్టర్‌కు అందించాలన్నారు.



సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల వారికి సమన్యాయం

నవతెలంగాణ-చివ్వెంల

ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల వారికి సమన్యాయం జరుగుతుందని బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వెంపటి గురూజీ అన్నారు. గురువారం దురాజ్‌పల్లిలోని మున్నూరు కాపు భవనంలో నిర్వహించిన గోపాలమిత్రుల జిల్లా ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పథకాన్ని ప్రజలకు చేరవేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ గోపాలమిత్రలకు వేతనం రూ.8500 నుంచి రూ.11050 పెంచారని తెలిపారు. ఉద్యోగరీత్యా ఎదురవుతున్న సమస్యలను, సమ్మెలు, ధర్నాల రూపంలో కాకుండా మంత్రులు, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు శ్రీనివాస్, అల్దాస్ లింగయ్యగౌడ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, యాదయ్య,రామయ్య శ్రీనివాస్ పాల్గొన్నారు.

రక్తదానం చేద్దాం ప్రాణాన్ని కాపాడుదాం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణాలను కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉందని జన చైతన్య ట్రస్ట్ నిర్వాహకులు పినపరాలవంశీ పారా సాయి పిల్లి శివశంకర్ అన్నారు. గురువారం పట్టణంలో ఒక ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళలకు రక్తం అవసరం ఉండగా సతీష్ అనే వ్యక్తి జన చైతన్య ట్రస్టు నిర్వాహకులను సంప్రదించాడు. వెంటనే వారి స్పందించి మహిళకు కావలసిన బీ పాజిటివ్ బ్లడ్ డోనర్ జక్కుల నాగరాజుతో మాట్లాడి రక్తదానం చేయించారని తెలిపారు. ఆరోగ్యవంతుడైన వారు ప్రతి సంవత్సరం రెండు సార్లు రక్తదానం చేయవచ్చుని, ఈ రక్తదానం ఎంతో మంది ప్రాణాలు నిలబెడుతుందని చెప్పారు.



సాగర్‌ను సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్‌ను గురువారం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి ఎంజీ. ప్రియదర్శిని కుటుంబ సమేతంగా సందర్శించారు. విజయ విహార్ అతిథి గృహానికి చేరుకున్న న్యాయమూర్తికి నల్లగొండ జిల్లా న్యాయమూర్తి నాగరాజు, మిర్యాలగూడ ఆర్డీవో చెన్నయ్య, పెద్దవూర తహసీల్దార్ సైదులు, డిప్యూటీ తహసీల్దార్ శరత్చంద్ర, సాగర్ సీఐ బీసన్న, ఎస్సై సురేష్, నల్గొండ జ్యుడీషరీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు వీరబాబు ఘనంగా స్వాగతం పలికారు. పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం నాగార్జునకొండ మ్యూజియం, బుద్ధవనాన్ని సందర్శించారు. వీరికి టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునకొండ చారిత్రక విశేషాలను, బుద్ధవనం వివరాలను తెలియజేశారు. వీరితోపాటు కోర్టు సిబ్బంది అంజయ్య, కాలిక్, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

గీత కార్మికులకు ఉచిత బైకులివ్వాలి



- కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు మాటూరి బాలరాజుగౌడ్

నవతెలంగాణ-భువనగిరి రూరల్

కల్లుగీత కార్మికులందరికీ ఉచితంగా బైకులివ్వాలని, గీతన్నబంధుపేరుతో రూ.10 లక్షలివ్వాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు మాటూరి బాలరాజుగౌడ్ డిమాండ్ చేశారు.నందనం నీరా ప్రాజెక్టు ప్రారంభానికి సిద్ధమైన వేల ఎక్సైజ్ సూపరిండెంట్ నవీన్‌కుమార్, ఎక్సైజ్ సీఐ నాగిరెడ్డి సమక్షంలో కల్లుగీత సహకార సంఘాల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బాలరాజుగౌడ్ మాట్లాడుతూ నీరా ఉత్పత్తి చేయడానికి గీత కార్మికులు సంసిద్ధంగా ఉన్నారన్నారు.రోజువారీగా నీరా తీయడానికి లీటరుకు రూ.150 చొప్పున ప్రభుత్వం నుంచి ధర నిర్ణయించినట్లయితే గిట్టుబాటుగా ఉంటుందన్నారు.ప్రభుత్వం గీత కార్మికులకు ఇస్తానన్న ఉచిత బైకులను వెంటనే అందించాలని కోరారు.గీతన్నబంధు పేరుతో రూ.10 లక్షలు ప్రతి గీత కార్మిక కుటుంబానికి అందించి వాళ్ళ అభివృద్ధికి తోడ్పడాలన్నారు.ప్రభుత్వ అధికారులకు ఎక్సైజ్ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు, ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో నందనం సొసైటీ అధ్యక్షులు బోడిగే బాలరాజుగౌడ్, నమాత్‌పెల్లి అధ్యక్షుడు బత్తిని బాలరాజుగౌడ్, అనాజీపురం అధ్యక్షుడు గునుగుంట నర్సింహాగౌడ్, బొల్లేపల్లి సొసైటీ అధ్యక్షులు గోదా సాయిలుగౌడ్, నాగిరెడ్డిపల్లి సొసైటీ అధ్యక్షులు గుండాల మల్లేష్‌గౌడ్, గీత కార్మికులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి నార్మల్ మదర్‌డెయిరీ ఆర్థికసాయం

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట పాముకుంట గ్రామంలోపాల సొసైటీకి చెందిన సొసైటీ డైరెక్టర్ పొన్నెబోయిన జహంగీర్ 3 రోజుల కింద బైక్ పై నుండి పడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇటీవల మరణించాడు.మృతుని కుటుంబానికి నార్మల్ మదర్ డెయిరి నుండి రూ.5 వేలు, సొసైటీ నుండిరూ.5000 ను డెయిరీ మేనేజరు అంబాల రవీందర్, సొసైటీ చైర్మెన్ రాపోలు అంజిరెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు చిగుళ్ల రాములు, గడ్డంకుమార్, గుంటిస్వామి, గొడుగు కర్ణాకర్,చిగుళ్ల బాలయ్య,రాపోలు వసంత,గొడుగుచంద్రమ్మ,నీలం అశోక్, డెయిరీ సూపర్‌వైజరు డి.రాములు, రమేష్, యాకుబ్, పాడిరైతులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

గత ప్రభుత్వంలో జరగని అభివృద్ధి రాష్ట్రం ఏర్పడిన తర్వాతే జరిగిందని ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి అన్నారు.గురువారం మున్సిపల్ పురపాలక కేంద్రంలో ఎమ్మెల్యే వార్డు కౌన్సిలర్ కుడికాల అఖిల బలరాంతో కలిసి 11వ వార్డును పరిశీలించి వార్డులో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వార్డులలో ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానన్నారు.వార్డులలో సీసీరోడ్లు, డ్రయినేజీలు,వీధిలైట్లను పరిశీలించారు.మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వృద్ధాప్య పింఛన్ నూతనంగా 42 మంది లబ్దిదారులకు సాంక్షన్ ప్రొజీటింగ్ లెటర్స్‌ను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూయోజకవర్గంలో బీబీనగర్ ప్రభుత్వ హాస్పిటల్‌లో మహిళా ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేశారన్నారు.పిలాయిపల్లి గ్రామానికి చెందినకాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు సుమారు 80 మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.అనంతరం పిలాయిపల్లి గ్రామంలో బీసీ కమ్యూనిటీ హాల్ భవనానికి రూ.15 లక్షలు ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనానికి 14 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు పోచంపల్లి మండల అభివృద్ధిలో భాగంగా నేషనల్ హైవే ఉండాలని నేపథ్యంతో మంత్రి కలిసి ప్రత్యేకంగా పోచంపల్లి వలిగొండ మండలాలను కలుపుకుంటూ హైవే వెళ్తే పోచంపల్లి వలిగొండ మండలాలకు సంబంధించిన భూములకు విలువ పెరుగుతుందని, పూర్తిస్థాయిలో అభివృద్ధి జరుగుతుందని ప్రత్యేకంగా పోచంపల్లి మీదుగా హైవే వెళ్లే విధంగా మంజూరు చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి,వైస్‌ఎంపీపీ పాక వెంకటేశం మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మీ, ఎంపీడీఓ బాలశంకర్,మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి,తహసీల్దార్ మీరాబాయి, బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి,పిలాయిపల్లి గ్రామ సర్పంచ్ అందెల హరీష్‌యాదవ్,ఎంపీటీసీ బంధారపు సుమలత లక్ష్మణ్‌గౌడ్ పాల్గొన్నారు.



వాటర్‌ప్లాంట్ ప్రారంభం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో గురువారం ఆలేరు మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద భిక్షమయ్యగౌడ్ పట్టణానికి చెందిన పుట్ట పవణ్ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు.ప్రత్యేక పూజలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు పుట్ట మల్లేశం, పుట్ట అంజయ్య, బూడిద భిక్షమయ్యగౌడ్ అనుచరులు పాల్గొన్నారు.



అడ్వకేట్ యుగంధర్‌పై దాడిని ఖండిస్తున్నాం



నవతెలంగాణ రామన్నపేట

తుంగతుర్తి నియోజకవర్గంలో అడ్వకేట్ యుగంధర్‌పై బీఆర్ఎస్ నాయకులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి ప్రియదర్శిని తెలిపారు.గురువారం స్థానిక గెస్ట్‌హౌస్‌లో ఆమె విలేకర్లతో మాట్లాడారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే చేసే ఇసుక మాఫియా, లాండ్ మాఫియా, మూడెకరాల భూమి గురించి, డబుల్ బెడ్‌రూమ్‌ల గురించి, దళితబంధులో జరుగుతున్న స్కాంల గురించి అన్ని బయటకు తీస్తున్నారనే బీఆర్ఎస్ నాయకులు యుగంధర్‌పై దాడి చేసి అత్యాయత్నానికి పాల్పడ్డారని ఆరోపించారు.హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న యుగంధర్ నుండి పోలీసులు వాంగ్మూలం ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు.ఈ సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నియోజకవర్గ ఉపాధక్షులు పావిరాలనర్సింహ, మండలఅధ్యక్షులు మేడి సంతోష్, ఉపాధక్షులు గునిరాజు, ప్రధాన కార్యదర్శి నకిరేకంటినర్సింహ, చిట్యాల మండలఉపాధక్షులు గ్యారశేఖర్, కోశాధికారి మునుగోటిసత్తయ్య, బీఎస్పీ సీనియర్ నాయకులు బిల్లి మల్లయ్యయాదవ్, బాలాగోని మల్లయ్యగౌడ్, గాదె సురేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



క్విజ్ కాంపిటేషన్‌కు హాజరు కావాలి

నవతెలంగాణ-ఆలేరురూరల్

రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ ఫీజు కాంపిటేషన్ జూన్ 17, 18వ తేదీలలో నిర్ణయించడం జరిగిందని కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు కల్వకుంట లోకేష్ అన్నారు.గురువారం మండలంలోని పటేల్ గూడ గ్రామంలో కాంగ్రెస్‌యూత్ సమావేశంలో వారు మాట్లాడారు.ఆన్లైన్ క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నామని, ఈ పోటీలకు మండలంలోని పలు గ్రామాలకు చెందిన క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు సుంకరివిక్రమ్, నాయకులు సతీష్, భాస్కర్,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-గుండాల

మండలంలోని తుర్కలషాపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన వంగాల రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.మృతుడి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ నాయకులు పరామర్శించి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సహకారంతో రూ:5 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు.ఈకార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఓడపల్లి వెంకటేష్,అల్ల డైరెక్టర్ ఇమ్మడి దశరథ గుప్తా,మార్కెట్ డైరెక్టర్ వంగూరి మల్లయ్య నాయకులు పురుగుల లింగస్వామి,వంగూరి అనిల్,కునగల్ల ఉప్పలయ్య,మొగులయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

జిల్లాలోని రైతుల సౌకర్యార్థం అధికారులు ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నెంబర్ తప్పుడు ప్రాంతానికి వెళుతుందని, అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని పారా లీగల్ వాలంటీర్ కొడారి వెంకటేష్ అన్నారు.గురువారం ఆయన కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతుల కోసం ధాన్యం కొనుగోళ్ల పై ఎలాంటి సమస్యలు వచ్చినా, తాలు తరుగు పేరుతో మిల్లర్ల నుండి సమస్యలు వచ్చినా, ధాన్యం రవాణా, గోనెసంచుల సరఫరా, ట్యాబ్ ఎంట్రీ, ధాన్యం డబ్బులు చెల్లింపులు తదితర సమస్యల పరిష్కారానికి యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయశాఖ, అధికారులు ఈనెల 18 న 7991520554 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసారని, కానీ ఆ టోల్ ఫ్రీ నెంబర్ తప్పుగా ఉందని ఆయన అన్నారు. టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేస్తే ఇతర ప్రాంతాలకు వెళ్తుందన్నారు. రైతులు ఇప్పటికే అనేక సమస్యలతో బాధపడుతుంటే , ఇప్పుడు తప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ ఇచ్చి అధికారులు, రైతులను మరింతగా ఆందోళనకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ కేటాయించిన అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

యోగాతో ఆరోగ్యం

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

యోగాతో ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండొచ్చని బోధిధర్మ యోగా అండ్ హెల్త్ అసోసియేషన్ అధ్యక్షులు సీత భాస్కర్ అన్నారు.బోధిధర్మ యోగా,హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెడిక్విస్ట్ డయాగ్నస్టిక్ సెంటర్ ఎల్బీనగర్ వారి సహకారంతో ఉచిత మెడికల్ టెస్టుల కార్యక్రమాన్ని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శిక్షకురాలు కొయ్యడ సంధ్య, మెడిక్విస్ట్ డయాగ్నెట్ సెంటర్ వైద్య బృందం చంద్రశేఖర్, దిలీప్‌కుమార్, నరేందర్, వర్షిణి, ఉస్మాన్ , బోధిధర్మ యోగా అండ్ హెల్త్ అసోసియేషన్ కార్యవర్గ ప్రధాన కార్యదర్శి చింతకింది కిరణ్, సహాయ కార్యదర్శి కేమ విష్ణుమూర్తి, కోశాధికారి కొండమడుగు మల్లేష్ , కార్యనిర్వహణ కార్యదర్శిచింతల రామకృష్ణ, కార్యవర్గ సభ్యులుదోర్నాల రత్నం వీడం రామనాథం, కొయ్యడ లింగస్వామి, కడవేరు చంద్రశేఖర్,శాపాక స్కైలాబ్, మహిళా యోగ సభ్యులు తడక రజని వంగూరి స్వాతి తదితరులు పాల్గొన్నారు.



నగ్జల్బరి పంథాయే దోపిడీ విముక్తికి మార్గం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

నగ్జల్బరి పోరాట పంథాయే దోపిడీ విముక్తికి మార్గమని సీపీఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ అన్నారు.గురువారం మండలంలోని వావిల్లపల్లి గ్రామంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో నగ్జల్బరీ ఆవిర్భావం దినోత్సవ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు దోటిభిక్షం జెండా ఎగరవేశారు.ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడారు.పశ్చిమబెంగాల్ డార్జిలింగ్ జిల్లా నగ్జల్బరీలో జోతే దారులకు (భూస్వాములు)వ్యతిరేకంగా,దున్నే వారికే భూమి కోసం ప్రజలు,రైతు.కూలీలు విప్లవకారుల నాయకత్వంలో సాగించిన పోరాటం మరువలేనిదన్నారు.ప్రజా పోరాటాల్లో ప్రాణాలర్పించిన అమరులకు మౌనం పాటించి విప్లవజోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు గుదే అచ్చయ్య,మానుపాటి యాదయ్య,కొర్ర రామదాసు,గుదే రవీందర్,ఎం.శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

డిప్లమా కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరిజిల్లాలో పదో తరగతిలో అర్హత కలిగిన వారు హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్ డిప్లమా కోర్స్ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు కె.విద్యాసాగర్ గురువారం ఒక ప్రకటనలో కోరారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెంకటగిరిలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్స్ టెక్నాలజీ కాలేజీలో 53 సీట్లు, ఒరిస్సా రాష్ట్రంలోని బర్గా ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కాలేజీలో 9 సీట్ల ఉన్నాయని పేర్కొన్నారు.మూడేండ్ల హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్స్ డిప్లమా కోర్సుకు అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి జూలై 1 2023 నాటికి బీసీ జనరల్ కేటగిరి వారు 15 సంవత్సరాల నుంచి 23 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలన్నారు.ఎస్సీ ఎస్టీ వారు 15 ఏండ్ల నుంచి 20 ఏండ్ల లోపు వయస్సు గలవారు అర్హులన్నారు.లేటరల్ ఎంట్రీ మూడేండ్ల డీహెచ్‌టీటీ కోర్సులో ఇంటర్మీడియట్ ఎంపీసీ, ఇంటర్మీడియట్ ఒకేషనల్ టెక్స్‌టైల్ ఐటీఐ రెండేండ్ల కోర్సులో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు నేరుగా డీహెచ్‌టీ సెకండియర్‌లో 52 సీట్ల ప్రవేశాలకు కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు.మే 17వ తేదీ నుంచి జూన్ 26వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.పూర్తి వివరాలకు చేనేత జౌళిశాఖ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.



కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష గురువారం నాటికి 289వ రోజుకు చేరింది.దీక్షకు గోళికిరణ్, కలకుంట్లమైసయ్య, కలకుట్లకొమురయ్య, చల్లూరి చిన్న పోచయ్య, కటకంనగేష్, కటకంశివ, బల్లనరహరి, కటకంప్రశాంత్, కటకంగణేష్, వడ్లకొండసిద్ధులు, గణపురంనర్సింహులు, కుందనపలిరాజు మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్, ఎంపీటీసీ బుడిగెరేణుకపెంటయ్యగౌడ్,ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్, మాజీ సర్పంచులు నరేందర్, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.



ఖోఖో పోటీలలో ప్రథమబహుమతి పొందడం పట్ల అభినందన

భువనగిరిరూరల్ :సీఎం కప్ టోర్నమెంట్ జిల్లాస్థాయి క్రీడాపోటీలలో అనాజీపురం మహిళలు, పురుషుల జట్లు ఖోఖో విభాగంలో ప్రథమ బహుమతి పొందడం పట్ల ఆ గ్రామ సర్పంచ్ ఏదునూరి ప్రేమలత మల్లేశం క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా అయన గురువారం మాట్లాడారు.ఈనెల 28 నుండి 31వరకు జరగబోయే స్టేట్‌లెవెల్ పోటీలలో మొదటిస్థానం సాధిచాలన్నారు.మన జిల్లాకు, గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామసెక్రెటరీ సుజాత, ఉపసర్పంచ్ మైలారం వెంకటేష్, వార్డుసభ్యులు పిట్టలవెంకటేశ్, గోగు శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు వెలిసాల మురళి, తెల్లజూరి వెంకటేష్, సీనియర్ క్రీడాకారుడు బతుకునవీన్, టీంకోచ్‌లు పిట్టల అంజయ్య, శ్రీశైలం, క్రీడాకారులు పాల్గొన్నారు.


భూవివాదాలకి కేంద్రంగా ఆలేరు తహసీల్దార్ కార్యాలయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు తహసీల్దార్ కార్యాలయం భూవివాదాలకు కేంద్రంగా మారుతుంది.గతంలో ఆలేరు పట్టణంలోని దళితుల భూములను సంబంధించి పట్టాదారు, సంతకాలు లేకుండానే 100 ఎకరాలకు ఇతరులకు రిజిస్ట్రేషన్ చేశారన్న ఆరోపణలు , కార్యాలయ సిబ్బంది తారా స్థాయిలో ఎదుర్కొన్నారు. కొల్లూరులో గొర్ల కాపర్ల భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు పట్టా చేశారని ఆరోపణలు మరువకముందే, మదనపల్లి పల్లె ప్రకృతి వనాన్ని, ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, వియ్యంకుడు ఆలేర్ పట్టణంలో నివాసం ఉంటున్న రిటైర్డ్ ఉపాధ్యాయుడు కడకంచి కిష్టయ్య, తల్లి కడకంచి సోమక్క పేరుమీద చేయడం పట్ల పట్టణంలో గురువారం ఏ నలుగురు ఒకచోట చేరిన భూవివాదంపై చర్చ జరిగింది. పల్లె ప్రకృతివనానికి కేటాయించబడిన ప్రభుత్వ భూమిని సర్వే నెంబరు 950/2 30 గుంటలు, 894 బై టు ఒక ఎకరం 10 గుంటలలో హరితహారంలో మొక్కలు నాటిన భూమిని అక్రమంగా పట్టా చేశారన్న సంగతి పట్ల రాజకీయ ప్రకంపనలు మొదలయ్యాయి.అధికార బీఆర్ఎస్ నాయకుల ఒత్తిడితో ప్రభుత్వ భూమి ఇతర వ్యక్తులకు కట్టబెట్టడం పట్ల సర్వత్రా, వివిధ పార్టీల నుండి ప్రజల నుండి నిరసన వ్యక్తమవుతుంది.

టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా రాపోలునర్సింహ

నవతెలంగాణ-రామన్నపేట



టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన ఆ పార్టీ రాష్ట్ర నాయకులు రాపోలు నర్సింహను నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీకి పార్టీకి మంచి రోజులు రానున్నాయన్నారు.పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నుండి విశేష కృషి చేస్తామన్నారు.కార్యకర్తలు, నాయకులు గ్రామస్థాయిలో చెక్కుచెదరలేదని ఎన్టీఆర్, టీడీపీ అభిమానంతో అలాగే ఉన్నారన్నారు.రెండవసారి రాష్ట్ర కార్యదర్శిగా అవకాశం ఇచ్చినందుకు ఆయన రాష్ట్ర అధ్యక్షునికి, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నరసింహ నియామకం పట్ల పార్టీ మండల అధ్యక్షులు నీల యాదయ్య, పట్టణ అధ్యక్షులు దండిగుల సమ్మయ్య, మీర్జా ఫజల్ బేగ్ ఉప్పల ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు.

పోస్టరావిష్కరణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఈనెల 27 నుండి జరిగే మహేంద్ర యువసేన జీఎంఆర్, ఆలేరు కప్ టెన్నిస్‌బాల్,రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలను విజయవంతం చేయాలని కోరుతూ మండలకేంద్రంలో గురువారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం ఆవరణలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రెటరీ పూల నాగయ్య పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఏర్పాట్లను ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ పరిశీలించారు.మహేంద్ర యువసేన ఆలేరు పట్టణ అధ్యక్షులు జూకంటి వెంకటేష్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నటూ, క్రీడాకారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్‌చైర్మెన్ గ్యాదపాక నాగరాజు, మొరిగాడి వెంకటేష్, పత్తి వెంకటేష్, పూల శ్రావణ్, జల్లి నరసింహులు, వస్పరి శివ, అంజన్ కుమార్, బింగి గణేష్, దయ్యాల సంపత్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.





రాజ్‌కుమార్‌కు సన్మానం

నవతెలంగాణ-భువనగిరి రూరల్

హైదరాబాద్‌లోని వారి నివాసంలో కలిసి రైల్వే బోర్డ్ మెంబర్‌గా ఎన్నికైన శుభ సందర్భంగా యసారం రాజుకుమార్‌ని సామాజిక నాయకులు ఇటుకల దేవేందర్ కలిసి వారికి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంట శ్రీకాంత్, కందుకూరి సురేష్,రవిచంద్రారావు, రవిచంద్ర రావు ఉన్నారు.

రాజు కుటుంబాన్ని పరామర్శించిన ప్రీతం నాగారి

రాజపేట : పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చింతం రాజు తండ్రిసత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.గురువారం రాజు కుటుంబసభ్యులను కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ప్రీతంనాగారి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షుల మహేందర్‌గౌడ్, జిల్లా కార్యదర్శి బెడిద నర్సింహులు, ఎస్సీ సెల్ నాయకులు అర్వపల్లి మండలఅధ్యక్షులు నరేష్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

దైద ప్రసాద్ మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డుకు చెందిన దైదప్రసాద్ అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం స్థానిక మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

సురక్షితమైన నీటితో ఆరోగ్యం

నవతెలంగాణ-పెద్దవూర

మనుషులు ఆరోగ్యంగా ఉండాలంటే సురక్షితమైన నీళ్ల అవసరమని అనుముల ప్రాజెక్టు సూపర్ వైజర్ గౌసియా బేగం అన్నారు. గురువారం చలకుర్తి సెక్టార్ పరిధిలోని కుంకుడు చెట్టు తండా అంగన్‌వాడీ కేంద్రంలో మేరీ లైఫ్ కార్యక్రమంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ వాటర్ బాడీస్, కలను గుణంగా ఆహార పదార్థాలు సేవించాలన్నారు. ఔషధ మొక్కల పెంపకం వంటి కార్యక్రమాలు చేపట్టుకోవాలన్నారు. ప్లాస్టిక్ వాడకం తగించు కోవాలని, క్లీన్ అఫ్ డ్రైవ్‌లో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఆయా ప్రమీల, అంగన్‌వాడీ లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఫోటో వాడుకోగలరు.

ఎంసెట్ ఫలితాల్లో నవీన్ కుమార్‌రెడ్డి 3,106 ర్యాంక్

నవతెలంగాణ-చండూర్



తెలంగాణ ప్రభుత్వం గురువారం వెలువడిన ఎంసెట్ ఫలితాల్లో భాగంగా మండలంలోని శిర్దేపల్లి గ్రామ సర్పంచ్ మారెడ్డి శ్రీదేవి నర్సిరెడ్డిల కుమారుడు మారెడి నవీన్ కుమార్‌రెడ్డి ఎంసెట్లో స్టేట్లో 3,106 ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా కష్టపడి చదివినందుకుగాను తల్లిదండ్రులు నవీన్ కుమార్‌రెడ్డిని అభినందించారు. ముందు ముందు భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి గ్రామానికి, మండలానికి, జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. మంచి ర్యాంకు రావడం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

ఉచిత శిక్షణ దరఖాస్తు గడువు పొడిగింపు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర బీసీ స్టడీ సర్కిల్ నల్లగొండ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన నిరుద్యోగ అభ్యర్థులకు గురుకుల ఉపాధ్యాయులు, ఉద్యోగాలకు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 28 వరకు గడువు పొడగించినట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కే.విజయ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు studycircle.cgg.gov.in లేదా tsbcstudy-circle.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు టీఎస్ బీసీ స్టడీ సర్కిల్ నల్లగొండ లేదా 08682-220007 ను సంప్రదించాలని తెలిపారు.

బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవంలో ఎమ్మెల్యే

చందంపేట:చందంపేట మండలం కోరుట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొందేటి మల్లా రెడ్డి, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు యసాని రాజవర్ధన్ రెడ్డిరైతు బంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, రమావత్ మోహన్‌కృష్ణ, గోసుల అనంతగిరి, బొద్దికురా మహాలక్ష్మయ్య, బొల్లు రామకృష్ణ, కొర్ర రమేష్, గన్నెబోయిన మల్లేష్ యాదవ్, విఠల్ రెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ, శోభన్, సత్యనారాయణపాల్గొన్నారు.

వర్షం నీటిని ఒడిసి పట్టుకోవాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

గ్రామాలలో రైతులు, ప్రజలు ప్రతి ఒక్కరు వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవాలని కొండమల్లేపల్లి మండల వైస్ ఎంపీపీ కసర్ల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం గుమ్మడవెల్లి గ్రామంలో జన చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో నల్లగొండ నెహ్రూ యువ కేంద్రం వారి సహకారంతో ఏర్పాటు చేసిన వర్షపు నీటిని ఒడిసి పట్టుకొండి అనే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే కాలంలో నీటి ప్రాముఖ్యత ఎంతో అవసరమని నీటిని ప్రజలు ఒడిసి పట్టుకోవాలని దాని ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు, కోలాటం కలబృందం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

'కార్మికుల వేతనాలు పెంచకపోతే సమ్మె తప్పదు'

నవతెలంగాణ-నల్లగొండ

జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజ్, హాస్టల్‌లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్, శానిటేషన్ కార్మికుల టెండర్లు వెంటనే పూర్తి చేసి వేతనాలు పెంచాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా మెడికల్ కాలేజ్ ఏడీ శ్రీనివాస్‌కి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని హాస్పిటల్లో టెండర్ల పూర్తి అయి కొత్త వేతనాలు తీసుకుంటున్నప్పటికీ నల్లగొండ మెడికల్ కాలేజ్, హాస్టల్లో పనిచేస్తున్న కార్మికులకు మాత్రం ఇంకా పాత వేతనాలు మాత్రమే వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్కే జమీర్, ఎండీ. జకీర్, అండాలు, విజయ, ఉమా, రేణుక, కవిత ,చంద్రమ్మ ,కోటేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

మంత్రుల పర్యటనను అడ్డుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

అభివృద్ధి పేరుతో మిర్యాలగూడలో జరిగే మంత్రుల పర్యటనను అడ్డుకోవాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి కోరారు. గురువారం స్థానిక రాజీవ్‌భవన్‌లో విలేకర్లతో ఆయన మాట్లాడారు. గతంలో 2017లో మంత్రులు పర్యటన చేసి హడావుడి చేశారని అప్పుడు వేసిన శంకుస్థాపన పనులే ఇప్పటివరకు ప్రారంభించలేదని విమర్శించారు. మళ్లీ అభివృద్ధి పేరుతో శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసేందుకు మంత్రులు వస్తున్నారని, అభివృద్ధి పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న పాలకులను అడ్డుకోవాల్సిన అవసరం ప్రజలపై ఉందన్నారు. ఎండాకాలంలో తాగునీరు లేక ప్రజల అవస్థలు పడుతున్న పాలకులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ప్రజల సమస్యలపై మంత్రుల పర్యటనలో నిరసన తెలుపాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ శ్రేణులు ఈ నిరసన కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామలింగయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్ముడబోయిన అర్జున్, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, యువజన కాంగ్రెస్ నాయకులు సిద్దునాయక్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండీ.గౌస్, నాయకులు గుంజ శ్రీను, రాథోడ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ జిల్లా ఏర్పాటుపై మంత్రులు ప్రకటన చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజల ఆకాంక్ష అయిన మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు విషయమై మిర్యాలగూడ పర్యటనకు వస్తున్న రాష్ట్ర వైద్యారోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు విషయమై స్పష్టమైన ప్రకటన ఇవ్వాలని జిల్లా సాధన సమితి స్టీరింగ్ కమిటీ సభ్యులు చేగొండి మురళీ యాదవ్, సామాజిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరాజు జయరాజులు డిమాండ్ చేశారు. గురువారం స్థానికంగా వారు విలేకర్లతో మాట్లాడారు. జిల్లా ఏర్పాటు సందర్భంగా అన్ని అర్హతలు ఉన్న మిర్యాలగూడను జిల్లా కాకుండా అడ్డుకున్నారన్నారు. దింతో మిర్యాలగూడ అన్ని రంగాలలో వెనకబడి పోయిందన్నారు. ప్రజల కోరిక మేరకు మిర్యాలగూడను జిల్లా చేయాలనీ కోరుతూ 300 రోజుల నుండి వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వాపోయారు. జిల్లా ఏర్పాటు చేయాలనీ కోరుతూమిర్యాలగూడకు వస్తున్నా మంత్రులకు వినతి పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సాధన సమితి నాయకులు, మల్లికంటి వెంకటయ్య,గోగగిటి శ్రీనివాస్, సుమన్, కార్తీక్,బంటు కవిత, వెంకటయ్య, మోసిన్ అలీ, అంజయ్య, నీలకంఠం, సైదా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మేలైన వంగడాలను సాగు చేసుకోవాలి

నవతెలంగాణ-త్రిపురారం

రైతులు వ్యవసాయంతో పాటు, వ్యవసాయానుబంధ రంగాలను ప్రోత్సహించాలని, అందులో భాగంగానే చేపట్టే కూరగాయల సాగులో మేలైన వంగడాలను నాటాలని అసిస్టెంట్ ప్రొఫెసర్ కే. సంధ్యారాణి అన్నారు. కంప సాగర్ కృషి విజ్ఞాన కేంద్రంలో కూరగాయల సాగు, మార్కెటింగ్, యాజమాన్య పద్ధతుల్లో భాగంగా గురువారం శిక్షణ ముగింపు సందర్భంగా ఉద్యానవన పంటల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, మార్కెటింగ్ మార్కెటింగ్‌పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూరగాయల సాగులో అవలంబించవలసిన పద్ధతులు, అధిక దిగుబడుల కోసం విత్తుకునే సమయం, అంతర్ కృషి తదితర అంశాలపై రైతులకు అవగాహనకల్పించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ చంద్రశేఖర్, సాయికిరణ్, రాములమ్మ, పల్లవి, రైతులు పాల్గొన్నారు.

పదవ తరగతి మండల టాపర్స్‌కు సన్మానం

నవతెలంగాణ-నాంపల్లి

స్వేరోస్ విక్టరీ డే సందర్భంగా స్వేరో స్టూడెంట్స్ యూనియన్, ప్రోగ్రెస్ పేరెంట్ లీగ్ ఆధ్వర్యంలో నాంపల్లి మండలంలో పదవ తరగతిలో మండలం టాపర్స్‌గా నిలిచిన బండ్లగూడెం గ్రామానికి చెందిన అంజలి(9.5), నాంపల్లి గ్రామానికి చెందిన కామిశెట్టి దివ్య(9.3) విద్యార్థినిలకు స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆకులపల్లి నరేష్, ప్రోగ్రెసీవ్ పేరెంట్స్ లీగ్ జిల్లా అధ్యక్షుడు ఆకులపల్లి శ్రీను నాంపల్లి తహసిల్దార్ అంబటి అంజనేయులుతో కలిసి శాలువాలతో సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడారు. విద్యార్థులు అన్ని రంగాలలో రాణించి తల్లిదండ్రులకు, మన ఊరికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఆకులపల్లి నరేష్, శ్రీను మాట్లాడుతూ పై చదువుల నిమిత్తము ఏలాంటి అవసరం ఉన్న స్వేరోస్ ఎడ్యుకేషనల్ ఆర్గనైజేషన్ అండగా ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు ఏదుల్ల పృథ్వీరాజ్, రాంబాబు, మధు, మోడల్ స్కూలు టీచర్ ఉపేందర్, గడ్డం శ్రీను పాల్గొన్నారు.

అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ-దేవరకొండ

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మే 25న డిగ్రీ పట్టా పొందిన సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు ఆయన చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో దళిత పీడిత బడుగు బలహీన వర్గాలు విద్యలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్డే దేవేందర్ నాయక్, ప్రజాసంఘాల జేఏసీ నాయకులు కంబాలపల్లి వెంకటయ్య, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ భవనం నిర్వహణ కమిటీ అధ్యక్షులు పొట్ట మురళి, మాజీ కౌన్సిలర్ పొట్ట సుగుణయ్య, దళిత రత్న అవార్డు గ్రహీత ఎర్ర అంజనేయులు, అంకూరి దానయ్య, తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం ఇవ్వాలి

కేతేపల్లి: అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు పంట పరిహారం ఎకరానికి రూ. 10వేలు ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. కేతపల్లిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత మార్చి ఏప్రిల్ నెలలో అకాల వర్షాలకు భారీగా పంట నష్టం 3,321 ఎకరాల్లో పంట నష్టపోయిన 2,667 మంది రైతులకు ఎకరాకు పదివేలు చొప్పున పరిహారం ఇస్తామన్న ప్రభుత్వం స్వయంగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటన చేసినారని చెప్పారు. రెండు నెలలు కావస్తున్నా విడుదల కాని నిధులు రైతుల్లో నిరాశ అలుముకుంటుందని అన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మహమ్మద్ యూసుఫ్, జానీ, కోట పుల్లయ్య, బయ్య ముత్తయ్య, దాసరి ఎల్లయ్య, పాల్గొన్నారు.

చీరలు పంపిణీ

చిట్యాలటౌన్ :ఇమ్మడి నర్సయ్య భార్య రాములమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె కుమారుడు, ఆర్యవైశ్య సంఘం మాజీ మండల అధ్యక్షుడు ఇమ్మడి విజయ్ కుమార్ గురువారం మున్సిపల్ సిబ్బంది 30 మందికి చీరల పంపిణీ చేశారు. చిట్యాలలోని విజయకుమార్ నివాసం వద్ద ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందికి చీరలతో పాటు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన సోదరులు ఇమ్మడి కృష్ణమూర్తి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, వారి కుమారులు ఇమ్మడి రమేష్, ఇమ్మడి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

ఖోఖో టీమ్‌ను అభినంధించిన ఎంపీపీ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సీఎం కప్ క్రీడా పోటీలలో జిల్లా స్థాయిలో నార్కట్‌పల్లి మండలంలోని నెమ్మానికి చెందిన మహిళ విభాగంలో ఖో ఖో క్రీడాకారులు మూడవ స్థానంలో నిలిచారు. మహిళల విభాగంలో జిల్లా స్థాయిలో మూడవ బహుమతి పొందినటువంటి నెమ్మని ఖో ఖో టీమ్‌ను ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి గురువారం అభినందించారు. రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మండలానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ సందర్భంగా. నెమ్మాని పీఈటీ నాగమణిని, కోచ్ శ్రావణ్‌ని అభినందించారు.

వేసవిలో ఇబ్బందులు లేకుండా ప్రజలకు సాగు, తాగు నీరు

చందంపేట:చందంపేట, నేరడుగొమ్ము మండలాల ప్రజలకు వేసవిలో ఇబ్బందులు లేకుండా సాగు, తాగు నీరు అందిస్తున్నట్లు దేవరకొండ శాసన సభ్యులు, రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. గురువారం డిండి ప్రాజెక్టు నుంచి చందంపేట మండలం బండమిది తండా వద్ద బడేసాయబ్ కుంటను, చందంపేట గెట్ వద్ద కాల్వల ద్వార వస్తున్న నీటి ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందంపేట, నేరడుగొమ్ము మండలాలలోని చెరువులు, కుంటలు త్వరగతిన నింపాలి ఆయన అధికారులకు సూచించారు. మే నెలలో చెరువులు కుంటలు నింపుతున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అని తెలిపారు. నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడం లక్ష్యం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు యసాని రాజవర్ధన్‌రెడ్డి, రమావత్ మోహన్ కృష్ణ, గోసుల అనంతగిరి, బొద్దికురా మహాలక్ష్మయ్య, కొర్ర రమేష్, బొడ్డుపల్లి కృష్ణ, నగిళ్ళ మహేష్, శోభన్, సైదులు, బుయ్య మహేష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

లక్కీడ్రాలో గెలుపొందిన విజేతకు టీవీ బహూకరణ

నవతెలంగాణ-నాంపల్లి



హెచ్.పీ గ్యాస్ పండగ సంబరాలలో భాగంగా సెప్టెంబర్ 2022 నుండి ఏప్రిల్ 2023 వరకు రాష్ట్రవ్యాప్తంగా నూతన గ్యాస్ కనెక్షన్లు, గ్యాస్ స్టవ్ లు కొనుగోలు చేసిన గ్యాస్ వినియోగదారులకు కూపన్లు అందజేసి నిర్వహించిన లక్కీ డ్రా లో నాంపల్లి మండలం లోని విజయలక్ష్మి గ్యాస్ ఏజెన్సీ వారి వద్ద గ్యాస్ కనెక్షన్ కొనుగోలు చేసిన మండలంలోని కేతేపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల మహేష్ గెలుపొందడంతో గురువారం హైదరాబాదులోని హైటెక్ సిటీ లెమన్ ట్రీ హోటల్లో జరిగిన కార్యక్రమంలో లక్కీ డ్రా విజేతకు 32 ఇంచుల స్మార్ట్ టీవీని అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్.పీ గ్యాస్ ఈడి అనుజైన్, డీజీఎం మనోజ్ గోయల్, సేల్స్ ఆఫీసర్ యువవశిష్ఠ, నాంపల్లిహెచ్.పీ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ నక్క వసంత యుగెందర్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

భూదాన్‌పోచంపల్లి :ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ కె.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.భూదాన్‌పోచంపల్లి మండలంలోని గౌస్‌కొండ గ్రామంలోని ఐకేపీసెంటర్‌ను, పురపాలక కేంద్రంలోని లక్ష్మీనరసింహ విజయదుర్గ రైస్‌మిల్లును ఆయన సందర్శించారు.మార్కెట్‌లో పోసిన ధాన్యాన్ని వెంటనే తూకాలు వేసి రైస్ మిల్లుకు జాప్యం చేయకుండా ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైస్‌మిల్లర్లు తరుగు పేరిట రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వీరాభాయ్ పాల్గొన్నారు.